# ప్రతి వ్యక్తికి ఆరోగ్యం మొదటి ప్రాధాన్యం కావాలి





- ది అపోలో యూనివర్శిటీ రిజిస్ట్రార్ ప్రొ. ఎం. పోతరాజు

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) చిత్తూరు, డిసెంబర్ 12** : యూనివర్సల్ హెల్త్ కవరేజ్ డేను పురస్కరించుకుని ది అపోలో యూనివర్శిటీ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ శుక్రవారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించింది. ఆరోగ్య వ్యవస్థల బలోపేతం, ఆరోగ్య అవగాహన, వైద్య సేవల అందుబాటు వంటి అంశాలపై దృష్టి సారించిన ఈ కార్యక్రమానికి విద్యార్థులు, అధ్యాపకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న యూనివర్శిటీ రిజిస్ట్రార్ ప్రొ. ఎం. పోతరాజు విలువైన సూచనలు అందించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ ప్రొ. ఎం. పోతరాజు మాట్లాడుతూ, "ప్రతి వ్యక్తి ముందుగా తన ఆరోగ్యానికే అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలి. ఆరోగ్యాన్ని కాపాడు కోవడంలో ముందస్తు జాగ్రత్తలు ఎంతో కీలకం" అని అన్నారు. అలాగే హెల్త్ సర్వీసులు, ఇన్సూరెన్స్ పాలసీ వంటి అంశాలపై ప్రతి ఒక్కరికి స్పష్టమైన అవగాహన ఉండాలని సూచించారు. ఆరోగ్య రంగంలోని సమగ్ర జ్ఞానాన్ని అందించడంలో అపోలో గ్రూప్ సరైన వేదికగా నిలుస్తోందని ఆయన అభిప్రాయపడ్డారు. హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్ కోర్సు పూర్తి చేసి ఫీల్డ్‌లోకి అడుగుపెడుతున్న విద్యార్థులు సేవాభావంతో సమాజంలో ఆరోగ్య అవగాహన పెంపొందించాలని రిజిస్ట్రార్ సూచించారు. ముఖ్య వక్తగా పాల్గొన్న స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ డీన్ డాక్టర్ రామయ్య ఇటుమల్ల యూనివర్సల్ హెల్త్ కవరేజ్ ప్రాధాన్యతను వివరించారు. ప్రతి వ్యక్తికి నాణ్యమైన, సురక్షితమైన వైద్య సేవలు అందుబాటులో ఉండాలని, ఈ బాధ్యత ప్రభుత్వాలు మరియు ఆరోగ్య సంస్థలపైన ఉందని పేర్కొన్నారు. ఆరోగ్య సేవల్లో సమాన హక్కు, ఆర్థిక భద్రత, బలమైన వైద్య వ్యవస్థలు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరచడంలో కీలకమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ఫ్యాకల్టీ కో-ఆర్డినేటర్ డాక్టర్ కిరణ్, అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బస్సు ప్రమాదానికి వాహన చోదకుడు నిర్లక్ష్యమే కారణమా..!







- అల్లూరి సీతారామరాజు జిల్లాలో జరిగిన బస్సు ప్రమాదానికి వాహన చోదకుడు నిర్లక్ష్యమే కారణమా..!
- మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి..
- మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలంటూ ఏపీ మాజీ సీఎం ఆకాంక్ష..

**నేటి సాక్షి అన్నమయ్య జిల్లా, శర్మ, డిసెంబర్ 12** : అన్నమయ్య జిల్లా :-: అల్లూరి సీతారామరాజు జిల్లాలో జరిగిన బస్సు ప్రమాదానికి కారణం డ్రైవర్ నిర్లక్ష్యమేనని తెలిసింది. అతివేగంతో పాటు ఆ మార్గం కూడా బస్సు డ్రైవర్ కు కొత్త కావడంతోనే అదుపు తప్పి లోయలోకి దూసుకెళ్లిందని తెలుస్తోంది. మృతులంతా చిత్తూరు జిల్లాకు చెందిన వారుగా ప్రాథమికంగా గుర్తించారు. బస్సులో ఉన్న ప్రయాణికులందరూ వృద్ధులేనని తెలిసింది. గాయ పడిన వారిని చింతూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు. దాదాపు ఇరవై మందికి పైగానే తీవ్ర గాయాలతో కొట్టు మీడుతున్నారు. వీరిలో ఐదుగురి పరిస్థితి అత్యంత విషమంగా ఉందని వైద్యులు తెలిపారు.

ఇక వివరాల్లోకెళ్తే చిత్తూరు జిల్లా నుంచి తీర్థయాత్రలకని వెళ్లిన ప్రయివేటు బస్సు అదుపు తప్పి లోయలో పడిపోయింది. అల్లూరు సీతారామరాజు జిల్లా లోని అత్యంత ప్రమాదకరమైన ఘాటు రోడ్డు చింతూరు – మారేడుమిల్లి రోడ్డులో ఈ ప్రమాదం జరిగింది. రాజు గారి మెట్ట వద్ద ఈ ఘటన చోటు చేసుకుందని పోలీసులు వెల్లడించారు.

### వంకరల రోడ్డు ఆపై పొగమంచు కూడా..

రోడ్డు వంకరలు, పొగమంచు, డ్రైవర్ స్టీరింగ్‌పై నియంత్రణ కోల్పోవడం వల్ల ప్రమాదం జరిగి ఉండొచ్చని సహాయక సిబ్బంది అంటున్నారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో ఇద్దరు డ్రైవర్లతో కలిపి మొత్తం 37 మంది ఉన్నారని వీరిలో ఎక్కువ మందికి కాళ్లు, చేతులు విరిగాయని, కొందరికి తలలు పగిలాయని తెలుస్తోంది. భద్రాచలం నుంచి అన్నవరం వెళ్తుండగా ఈ ప్రమాదం సంభవించింది. సమాచారం అందుకున్న వెంటనే చింతూరు పోలీసులు సంఘటన స్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఘటనా స్థలంలో 3 అంబులెన్సులు, 5 పోలీసు వాహనాలతో సహాయక చర్యలను ముమ్మరం చేశారు. ఎనిమిది వాహనాలు అక్కడకు చేరుకుని గాయపడిన క్షతగాత్రులను హుటా హుటిన సంబంధిత ఆసుపత్రులకు తరలించారు. అలాగే మృతదేహాలను చింతూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం జరిగిన ప్రదేశం లోతైన అడవి ప్రాంతం కావడంతో రెస్క్యూ కష్టంగా మారింది. క్రేన్‌లు, వ్యాలీ రెస్క్యూ టీమ్స్ సహాయంతో మృతదేహాలను పోలీసులు బయటకు తీశారు.

### చిత్తూరు జిల్లాకు చెందిన..

ఈ తెల్లవారు జామున జరిగిన ఈ ప్రమాదంలో మ-రణించిన వారంతా వృద్ధులేనని అంటున్నారు. దట్టమైన పొగమంచు ఉన్నప్పటికీ డ్రైవర్ నిర్లక్ష్యంగా వేగంగా ఘాట్ రోడ్డులో నడపటం ఈ ప్రమాదానికి ముఖ్య కారణమని తెలిసింది. స్పాట్ లోనే 9 మంది వరకూ మృతి చెందినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ బస్సు చిత్తూరు జిల్లాకు చెందిన AP 39 UM 6543 నెంబరు గల విఘ్నేశ్వర ట్రావెల్స్ కు చెందిన ఈ బస్సులో తీర్థయాత్రలకు వెళుతున్న క్రమంలో ఈ ప్రమాదం జరిగింది. సహాయక చర్యలు కొనసాగాయి. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముంది. గాయపడిన వారిలో ఇద్దరి నుండి ఐదు మంది పరిస్థితి విషమంగా ఉండటంతో వారిని వేరే ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు..

### మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి..

అల్లూరి సీతారామరాజు జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై వైయస్‌ఆర్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు వైఎస్ జగన్ సంతాపం తెలిపారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలంటూ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన విచారం వ్యక్తం చేస్తూ అల్లూరి సీతారామరాజు జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో పలువురు యాత్రికులు మరణించడం అత్యంత విషాదకరమని వైఎస్ జగన్ అన్నారు. చింతూరు మండల కేంద్రమైన తులసిపాకలు ఘాటు రోడ్డులో యాత్రికులను తీసుకెళుతున్న ప్రైవేట్ బస్సు అదుపుతప్పి లోయలో పడి పలువురు మృతిచెందారు. అనేక మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని వైయస్ జగన్ పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించేలా తక్షణ చర్యలు తీసుకోవాలని వైయస్ జగన్ కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు..

# మసీదులో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు

### ముఖ్య అతిథిగా పాల్గొన్న - నిస్సార్ అహ్మద్..









**నేటి సాక్షి అన్నమయ్య జిల్లా, శర్మ, డిసెంబర్ 12** : అన్నమయ్య జిల్లా :-: ఎగువ మాచిరెడ్డిగారిపల్లి మస్జిద్-ఎ- ఫాతిమా లో ప్రత్యేక ప్రార్థనలలో వైసీపీ మదనపల్లి సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ పాల్గొన్నారు. ముస్లింలకు పవిత్రమైన శుక్రవారం నాడు (జుమా) మధ్యాహ్న సమయంలో మసీదులలో ప్రత్యేక సామూహిక ప్రార్థనలు (జుమా నమాజ్) చేయడం ఆనాటి నుంచి ఆనవాయితీగా వస్తూ ఉందని వైసీపీ సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ పేర్కొన్నారు. మదనపల్లె నియోజకవర్గ పరిధిలోని నిమ్మనపల్లె మండల కేంద్రమైన రాచవేటివారిపల్లె గ్రామ పంచాయితీ లోని ఎగువ మాచిరెడ్డిగారిపల్లె గ్రామంలో గల మస్జిద్ - ఎ - ఫాతిమా లో శుక్రవారం నిస్సార్ అహ్మద్ ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు. గ్రామ ముస్లిం మైనార్టీ సోదరులు, గ్రామ వైసీపీ శ్రేణులు ఆహ్వానం మే-రకు ఎగువ మాచ్చిరెడ్డిగారి పల్లి గ్రామానికి విచ్చేశారు. గ్రామానికి విచ్చేసిన నిస్సార్ అహ్మద్ ను పార్టీ ముస్లిం మైనార్టీ సోదరులు, స్దానిక ముస్లిం మత పెద్దలు, వైసీపీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అందరిని ఆప్యాయంగా పలకరిస్తూ గ్రామ పెద్దలను ఆత్మీయ పలకరింపుతో యోగక్షేమాలు అడిగి విచారిస్తూ గ్రామ మహిళలకు అభివాదం చేస్తూ మసీదు ప్రాంగణం వరకు కాలి బాటన నడిచొచ్చారు. మసీద్ వద్దకు చేరుకోగానే మత పెద్దలు గౌరవ మర్యాదలతో దుశ్శాలువాలు కప్పి, పూల బొకే అందించి మసీదు లోనికి ఆహ్వానించారు. అనంతరం తోటి ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ప్రార్థనానంతరం మత పెద్దలను ఆప్యాయంగా పలకరించి మసీదు సమస్యలపై ఆరా తీశారు. మసీదు అభివృద్ధికి సహకరిస్తానని మసీదును మరింత అభివృద్ధి చేసుకుందామని ఇందులో పార్టీలకతీతంగా ముందుకు రావాలని దేవుళ్ళ ప్రార్థనల వద్ద పూర్తిగా రాజకీయాలను పక్కనపెట్టి అందరం ఏకమై సహకరించుకుంటూ అభివృద్ధి చేసుకుందామని నిస్సార్ అహ్మద్ చెప్పడంతో తోటి ముస్లిం, మైనార్టీ సోదరులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం గ్రామంలో కలియ తిరుగుతూ స్దానికులతో మాట్లాడారు. గ్రామ సమస్యపై విచారించారు. గ్రామంలో ఏ సమస్య ఉన్న నేరుగా వచ్చి తనను కలవాలని తక్షణమే పరిష్కారం చేస్తానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి బాషా, ఖాసిం సాబ్, బాషా సాబ్, చైన ఖాన్, రెడ్డి ఖాన్, మురాషా, సయ్యద్ వల్లి, ప్యారు సాబ్, నూర్ మొహిద్దీన్ ఖాన్, ఎన్. నవాజ్ అలీ ఖాన్, సమద్, షానవాజ్, ఫక్రుద్దీన్, సాదిక్, జబివుల్లా, అబ్దుల్లా, యాసిన్, జబివుల్లా, ఫయాజ్, సత్తార్ మరియు ఇతర మసీదు కమిటీ సభ్యులు పాల్గొన్నారు..

# భద్రాచలం సమీపంలో ఘోర రోడ్డుప్రమాదం

### 9మంది ఉమ్మడి చిత్తూరు జిల్లా వాసులు మృతి

### దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) చిత్తూరు** : భద్రాచలం సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ యాక్సిడెంట్లో చిత్తూరు ఉమ్మడి జిల్లాకు చెందిన 9 మంది మృత్యువాత పడ్డారు. ఈ ఘటన పై న్యూఢిల్లీ పార్లమెంటు శీతాకాల సమావేశాలకు హాజరైన చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు తక్షణం స్పందించారు. రోడ్డు ప్రమాదానికి గల కారణాలను తెలుసుకున్న చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ..,మృతులక కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని భరోసానిచ్చారు.

# స్లేట్ హైస్కూల్లో మాక్ ఎన్నికలు



**నేటి సాక్షి - జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు)** : జగిత్యాల జిల్లా కేంద్రం మిషన్ కాంపౌండ్ లో గల స్లేట్ హైస్కూల్లో శుక్రవారం నాడు మాక్ ఎన్నికలు నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయులు మాక్ ఎన్నికల ప్రక్రియ తెలియజేశారు. ఎన్నికల ప్రకటన, నామినేషన్ల దాకాలు, నామినేషన్ల పరిశీలన, ఓటింగ్ ఫలితాలు ఇలా ప్రజాస్వామ్య పాలనకు ఓటు హక్కు అనేది ఎంత ప్రాధాన్యమో తెలియజేశారు. తదనంతరం ప్రధానోపాధ్యాయురాలు స్వప్న మాట్లాడుతూ ఓటు హక్కు ప్రాముఖ్యతను, విశిష్టతను , వీటితోపాటు ప్రజాస్వామ్య విలువలను హక్కులను తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జగన్మోహన్ రెడ్డి, డైరెక్టర్లు తిరుపతిరెడ్డి, రాజ్యలక్ష్మి ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# లలితామాత ఆలయంలో వైభవంగా కుంకుమార్చన



**నేటి సాక్షి - జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు)** : జగిత్యాల రూరల్ మండలం పొలాసలో వెలిసిన 108 శ్రీ చక్ర సహిత శ్రీ లలితామాత దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించిన సుహాసినిలు మంగళహారతులను సమర్పించారు. ఈ ఆలయంలో ప్రతి శుక్రవారం పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయ ఫౌండరి ట్రస్టి చైర్మన్ చెల్లం స్వరూప ఆధ్వర్యంలో విశేష సంఖ్యలో మాతలు పాల్గొని లలితమాత సహస్రనామా పారాయణం గావించి అనంతరం శ్రీ చక్రాలకు సామూహిక కుంకుమ పూజా భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించి అమ్మవారికి ఓడి బియ్యాన్ని సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం శ్రీ లలితా మాత అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసి అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. జగిత్యాల పాత్రికేయులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ ట్రస్టి సభ్యులు, ఫౌండర్ ట్రస్టి చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్య లు జగిత్యాల జిల్లా పాత్రికేయుల యూనియన్ ప్రధాన కార్యదర్శి బెజ్జంకి సంపూర్ణ చారి, జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, కోశాధికారి సిరిసిల్ల వేణుగోపాల్, సీనియర్ పాత్రికేయులు ఎల్లాల రాజేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ గాజుల నగేష్లను సన్మానించి తీర్థప్రసాధాలు అందజేసి ఆశీర్వాదించారు.

# రెండు నెలల్లో ఈట్ స్ట్రీట్ ను అందుబాటులోకి తెస్తాం.

**కమిషనర్ ఎన్.మౌర్య.**



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల):** ఈట్ స్ట్రీట్ పనులు అన్ని రెండు నెలల్లో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. నగరపాలక సంస్థ కార్యాలయం ఎదురుగా అచ్యుత దేవరాయ మార్గంలో ఏర్పాటు చేస్తున్న ఈట్ స్ట్రీట్ పనులను శుక్రవారం ఉదయం అధికారులతో కలసి కమిషనర్ పరిశీలించారు. ఈట్ స్ట్రీట్ ప్లాన్, వాహనాల పార్కింగ్ తదితర వాటిని అధికారులు కమిషనర్ కు వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని ప్రజలకు నాణ్యమైన ఆహార పదార్థాలు అందుబాటులోకి తెచ్చేందుకు ఈట్ స్ట్రీట్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సుమారు కోటి రూపాయల భారత ప్రభుత్వ నిధులతో 12 కంటైనర్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. వాహనాలు పార్క్ చేసుకునేందుకు పార్కింగ్ స్థలం, పిల్లలు ఆడుకునేందుకు ప్లే జోన్, వాటర్ పౌంటైన్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పనులను వేగంగా పూర్తి చేయాలని తెలిపారు. ఈట్ స్ట్రీట్ లోని షాపులను వేలం ద్వారా కేటాయించడం జరుగుతుందని తెలిపారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, డి. ఈ. వెంకట ప్రసాద్, తదితరులు ఉన్నారు.

# అంతర్జాతీయ దివ్యాంగులదినోత్సవం

**అపోలో యూనివర్సిటీలో**



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) చిత్తూరు, డిసెంబర్ 12:** ది అపోలో యూనివర్సిటీలో శుక్రవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని అవగాహన కార్యక్రమాన్ని డిపార్ట్మెంట్ ఆఫ్ సైకాలజీ ఆధ్వర్యంలో నిర్వహించారు. వికలాంగుల హక్కులు, సామాజిక చైతన్యం, సమగ్ర విద్యా వాతావరణ నిర్మాణంపై ఈ కార్యక్రమం ప్రత్యేక దృష్టి సారించింది. కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్‌గా హాజరైన డాక్టర్ షరీఫ్, వికలాంగుల కోసం ప్రభుత్వం అందిస్తున్న సేవలు, ఆధునిక సాంకేతికత ఆధారిత సహాయక పరికరాలు, విద్యా సంస్థలు తప్పనిసరిగా అమలు చేయాల్సిన ఇన్‌క్లూజివ్ పాలసీలను విద్యార్థులకు వివరించారు. వికలాంగులపై ఉన్న అపోహలను తొలగించి, వారికి సమాన అవకాశాలు లభించేలా ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ భాస్కర్ నాయుడు, డా. హసీనా, డా. సుధా, డా. వి. సుబ్రహ్మణ్యం, డా. విజయ్, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# సర్పంచ్ గా గెలిపించండి..

**చనిపోయిన వారికి ఉచితంగా సమాధులు తీపిస్తా**

**కులాలవారీగా బాండ్ పేపర్ కూడా రాసిస్తా.... మరికల్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి బ్యాగరి రవి....**



**నేటి సాక్షి నారాయణపేట డిసెంబర్ 12 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని మరికల్ గ్రామ సర్పంచ్ గా తనకు అవకాశం కల్పిస్తే చనిపోయిన వారిని సమాధులు ఉచితంగా తీస్తానని మరికల్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి బ్యాగరి రవి తెలిపారు. శుక్రవారం మరికల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మరికల్ గ్రామంలో ఉన్న పలు వార్డు ప్రజలు నాకు ఒక్క అవకాశాన్ని కల్పించాలని ఆయన కోరారు. మరికల్ గ్రామ అభివృద్ధి కోసం ప్రతి వార్డులలో లో ఉన్న ప్రజలు తనకు సహకరించాలని ఆయన కోరారు. మరికల్ గ్రామ ప్రజలు ముందుకు వచ్చి బ్యాట్ గుర్తుకే భారీ మెజార్టీతో ఓట్లు వేయాలని ఆయన కోరారు. తనను గ్రామ సర్పంచ్ గా గ్రామ ప్రజలు ఓట్లు వేసి గెలిపిస్తే చనిపోయిన వారికి ఉచితంగా పూడ్చివేస్తామన్నారు. ఒక్క రూపాయి కూడా తీసుకోనన్నారు. అందుకు కులాలవారీగా బాండు పేపర్లు కూడా రాసిస్తానని ఆయన వివరించారు. గ్రామ ప్రజలు దృష్టిలో పెట్టుకొని బ్యాట్ గుర్తుకే ఓటు వేయాలని ఆయన కోరారు. అదేవిధంగా మరికల్ గ్రామ సర్పంచ్ గా సేవ చేసుకునే భాగ్యాన్ని కల్పించాలని ఆయన కోరారు. మరికల్ గ్రామం అభివృద్ధి కోసం తాను ఈ నిర్ణయాన్ని తీసుకున్నట్లు ఆయన వివరించారు.

# శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసులే ఇలా వ్యవహరిస్తే ఎలా..

- **కార్పొరేటర్లను కూటమి నాయకుల ఇళ్లకు డెలివరీ చేస్తున్నారని ఆగ్రహం .. అనిల్ కుమార్ యాదవ్**




**నేటి సాక్షి అన్నమయ్య జిల్లా, శర్మ, డిసెంబర్ 12:** అన్నమయ్య జిల్లా :-: నెల్లూరు మేయర్ అవిశ్వాస తీర్మాణం నేపథ్యంలో వైసీపీ ఇంకా ఏ నిర్ణయం తీసుకోకుండానే కూటమి పార్టీలు పాండిచ్చేరికి క్యాంప్ రాజకీయాలు మొదలు పెట్టాయని మాజీమంత్రి అనిల్ కుమార్ యాదవ్ ఆరోపించారు. టీడీపీ క్యాంప్ రాజకీయాలను చూస్తుంటే వైసీపీ నైతికంగా గెలుపొందినట్లేనని అనిల్ కుమార్ యాదవ్ చెప్పుకొచ్చారు. శుక్రవారం నెల్లూరులో పార్టీ జిల్లా కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ టీడీపీ నాయకులు మాకు 41 మంది కార్పొరేటర్ల బలం ఉందని చెప్పుకుంటూనే ఐదుగురు కార్పొరేటర్లు తిరిగి వైసీపీకి వస్తే వణికిపోతున్నారని పోలీసులను పంపించి కార్పొరేటర్, వారి కుమారుడిని అరెస్ట్ చేయించి తిరుపతి తీసుకెళ్లిపోయారని ఆరోపించారు. శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసులే కార్పొరేటర్లను కూటమి నాయకుల ఇళ్లకు డెలివరీ చేస్తున్నారని మండిపడ్డారు. టీడీపీ నాయకులు వైసీపీ కార్పొరేటర్ల భార్య, పిల్లలకు ఫోన్లు చేసి బూతులు తిడుతూ గంజాయి కేసులు పెడతామని బెదిరిస్తున్నారని 8 నెలల మేయర్ పదవి కోసం ఇంతలా దిగజారడం సిగ్గు చేటని మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ ధ్వజమెత్తారు.

**వచ్చే ఎన్నికల్లో జగనే సీఎం..**

అవిశ్వాస తీర్మాణం నేపథ్యంలో నెల్లూరు మేయర్ పదవికి పోటీ చేసే విషయంలో వైసీపీ ఇంకా ఏ నిర్ణయం తీసుకోకుండానే మమ్మల్ని చూసి కూటమి ప్రభుత్వం వణికిపోతోందని మాజీమంత్రి అనిల్ కుమార్ యాదవ్ చెప్పుకొచ్చారు. అధికారంలో ఉండి కూడా టీడీపీకి చెందిన కార్పొరేటర్లను ప్రతిపక్ష వైసీపీ నాయకులు బెదిరిస్తున్నారని ప్రలోభ పెడుతున్నారని సోషల్ మీడియాలో విపరీతంగా ప్రచారం చేసుకోవడం హాస్యాస్పదంగా ఉందని అనిల్ కుమార్ యాదవ్ చెప్పుకొచ్చారు. నెల్లూరు కార్పొరేషన్‌లో వైసీపీకి కేవలం 11 మంది కార్పొరేటర్లు, టీడీపీకి 41 మంది ఉన్నారని చెప్పుకుంటూనే కార్పొరేటర్లతో క్యాంప్ రాజకీయాలు నడుపుతున్నారు అని మండిపడ్డారు. ఎన్నికలకు ఇంకా మూడున్నరేళ్ల సమయం ఉన్నా వైఎస్ జగన్ మళ్లీ సీఎం కాబోతున్నారన్న నమ్మకం ప్రజల్లో వచ్చింది అని చెప్పుకొచ్చారు. ఆ ప్రజల నమ్మకమే ఇప్పుడు టీడీపీని భయపెడుతోంది. కాబట్టే కార్పొరేటర్లను కాపాడుకోలేక క్యాంప్‌లు, కిడ్నాప్‌లు, సోషల్ మీడియా, ఎల్లో మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారు అని మాజీమంత్రి అనిల్ కుమార్ యాదవ్ మండిపడ్డారు.

**పోటీ చేయకుండానే వైసీపీ గెలిచింది..**

నెల్లూరు కార్పొరేషన్ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఒక్క కార్పొరేటర్ స్థానం కూడా గెలుచుకోలేదు. 54కి 54 స్థానాలను వైసీపీ క్లీన్ స్వీప్ చేసింది. సాంకేతికంగా ఆ పార్టీకి ఒక్క కార్పొరేటర్ కూడా లేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక మా వారిలో చాలా మంది తెలుగుదేశం పార్టీలో చేరిపోయారు. కానీ కూటమి పాలన నచ్చక ఏడాదిన్నరకే కొంతమంది కార్పొరేటర్లు తిరిగి వైసీపీకి రావడంతో కూటమి వణికిపోయింది. రూ.10 కోట్లు వర్కులిస్తామని ఆశ పెడుతున్నా కార్పొరేటర్లు ఆ పార్టీలో ఉండకుండా వెనక్కి వచ్చేస్తున్నారు. అధికారంలో ఉండి కూడా కోట్లు ఖర్చు చేసి పాండిచ్చేరికి క్యాంప్ రాజకీయాలు మొదలుపెట్టిందంటే పోటీ చేయకుండానే వైసీపీనే గెలిచిందని మాజీమంత్రి అనిల్ కుమార్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు.

**కార్పొరేటర్లను డెలివరీ చేయడానికా పోలీసులు..**

8నెలల పదవీ కాలం మాత్రమే ఉండే మేయర్ పీఠం కోసం పోలీసులను పంపించి అర్ధరాత్రి వేళ కార్పొరేటర్లను కిడ్నాప్ చేసే నీచ స్థాయికి తెలుగుదేశం పార్టీ దిగజారిపోయిందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక నెల్లూరులో రౌడీయిజం, డ్రగ్స్, గంజాయి మాఫియా రాజ్యమేలుతుంటే వారిని అరికట్టాల్సింది పోయి కార్పొరేటర్లను డెలివరీ చేసే కార్యక్రమంలో పోలీసులున్నారంటే శాంతిభద్రతలు ఎంత దారుణంగా పతనమవుతున్నాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదన్నారు. ఇలాంటి పనికి మాలిన విషయాలల్లో తలదూరుస్తున్నారు. కాబట్టే రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థ దేశంలోనే అట్టడుగు స్థాయికి పడిపోయిందని గణాంకాలు చెబుతున్నాయి. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హయాంలో దేశంలోనే అత్యున్నత స్థాయిలో నిలిచిన ఏపీ పోలీస్ వ్యవస్థను, సీఎం చంద్రబాబు రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేయడానికి వినియోగిస్తూ పూర్తిగా నిర్వీర్యం చేసేశాడని మాజీమంత్రి అనిల్ కుమార్ యాదవ్ ధ్వజమెత్తారు.

**పోలీసులను అడ్డంపెట్టుకుని మా కార్పొరేటర్లకు వేధింపులు..**

తాడేపల్లి పార్టీ కార్యాలయంలో వైఎస్ జగన్ సమక్షంలో పార్టీలో చేరి బయటకొచ్చిన వారిని బలవంతంగా పోలీసులు కిడ్నాప్ చేసి తీసుకెళ్లారు. అర్ధరాత్రయినా ఎక్కడికి తీసుకెళ్తున్నది చెప్పకుండా వేధించారు. అతడిపై కేసులున్నాయని చెప్పి తీసుకెళ్లిన పోలీసులు కోర్టులో హాజరుపరచకుండా ఉదయాన్ని బలవంతంగా ఒక వీడియో రిలీజ్ చేయించారని మాజీమంత్రి అనిల్ కుమార్ యాదవ్ చెప్పుకొచ్చారు. 'గురువారం మధ్యాహ్నం తాడేపల్లిలో పీఎస్‌లో సీఐ వేణుగోపాల్ రెడ్డి అరెస్ట్ చేస్తే కనీసం స్టేషన్ కి కూడా తీసుకెళ్లకుండా ఒంగోలులో నెల్లూరు పోలీసులు పట్టాభి, విజయ్ భాస్కర్ రెడ్డికి అర్ధరాత్రి 3.30 గంటలకు అప్పగించి వేధిస్తున్నట్టు కార్పొరేటర్ కొడుకు నాకు ఫోన్ చేసి చెప్పాడు. అక్కడ్నుంచి వారిని తిరుపతికి తీసుకెళ్లారు. ఈ పోలీసులిద్దరి ఫోన్ లొకేషన్ తీస్తే కిడ్నాప్ వ్యవహారం మొత్తం బయటకొస్తుంది. రౌడీలు, పోలీసులను అడ్డం పెట్టుకుని మా కార్పొరేటర్ల కుటుంబాలను వేధిస్తున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన ఏడాదిన్నరలోనే ప్రశాంతంగా ఉండే నెల్లూరు జిల్లాని సర్వనాశనం చేశారు. వైయస్ఆర్ సీపీ నాయకులను అక్రమ కేసులు పెట్టి వేధించడం ధ్యేయంగా పనిచేస్తున్నారు. కానీ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేయడం లేదని మాజీమంత్రి అనిల్ కుమార్ యాదవ్ ధ్వజమెత్తారు..

**యానాదుల అవకాశాలను దూరం చేయొద్దు..**

వైసీపీ హయాంలో నెల్లూరు జిల్లాలో యానాది కులాన్ని వైఎస్ జగన్ రాజకీయంగా ఎంతో ప్రోత్సహించారు. కానీ కూటమి ప్రభుత్వం వచ్చాక ఎస్టీలు అనే మానవత్వం కూడా లేకుండా వారిని ఐదేళ్లపాటు పదవిలో కూర్చోనీయకుండా దించడానికి కుట్రలు చేస్తున్నారని మాజీమంత్రి అనిల్ కుమార్ యాదవ్ ధ్వజమెత్తారు. వైఎస్ జగన్ ఇచ్చిన రాజ్యాధికారాన్ని బలవంతంగా లాక్కోవాలని చూడటం సిగ్గుచేటని మండిపడ్డారు. యానాదులకు రాకరాక వచ్చిన అవకాశాన్ని బలవంతంగా లాక్కుంటూ వైసీపీ మీద దుష్ప్రచారం చేస్తున్నారు. మంత్రి నారాయణ ఇలాంటి సిగ్గుమాలిన రాజకీయాలు చేస్తారనుకోలేదు. 164 మంది సభ్యుల బలమున్న కూటమి నాయకులు నెల్లూరు వైసీపీ కార్పొరేటర్ల భార్య, పిల్లల మీద కూడా గంజాయి కేసులు పెట్టి వేధించే దుస్థితికి దిగజారిపోవడం వైఎస్ జగన్ మళ్లీ రాబోతున్నారన్న భయానికి నిదర్శనం. కనీస సంస్కారం లేకుండా నెల్లూరు టీడీపీ నాయకులు ఆడవారికి ఫోన్లు చేసి తిడుతున్నారు. అవిశ్వాస తీర్మాణం ద్వారా తెలుగుదేశం నాయకులే స్వయంగా తమ కుసంస్కారాన్ని బయటపెట్టుకున్నారని మాజమంత్రి అనిల్ కుమార్ యాదవ్ మండిపడ్డారు..

# రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల పటిష్ట బందోబస్తు

**జిల్లా ఎస్పీ నితిక పంత్**



**నేటి సాక్షి కొమరం భీమ్ ఆసిఫాబాద్ ప్రతినిధి డిసెంబర్ 12** :కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు 862 మంది పోలీస్ శాఖ, ఇతర శాఖల సమన్వయం తో పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు. జిల్లా ఎస్పీ నితిక పంత్ జిల్లాలో మొదటి విడత స్థానిక సంస్థల ఎన్నికలు శాంతియుతంగా మరియు నిష్పక్షపాతంగా నిర్వహించడంలో జిల్లా పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాత్ర కీలకమైందని జిల్లా ఎస్పీ నితిక పంత్ తెలిపారు. రెండో విడత ఎన్నికలలో భాగంగా ఈ నెల 14 న బెజ్జూర్, చింతలమానేపల్లి, దహేగాం, కౌటాల, పెంచికల్పేట్, సిర్పూర్ టి మండలాల పరిధిలో. 113 సర్పంచ్ స్థానాలు, 992 వార్డు మెంబర్ స్థానాలకు నిర్వహించే ఎన్నికలకు పోలీస్ బందోబస్త్ సంసిద్ధమని జిల్లా ఎస్పీ నితికా పంత్, ఐపీఎస్ తెలిపారు. అభ్యర్థులు, రాజకీయ పార్టీలు, ప్రజలు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా పాటించాలని సూచించారు. సైలెంట్ పీరియడ్ అమలు పోలింగ్‌కు 48 గంటల ముందు నుండి, అనగా 12-12-2025 సాయంత్రం 5:00 గంటల నుంచి పోలింగ్ పూర్తయ్యే వరకు, సైలెంట్ పీరియడ్ అమల్లో ఉంటుందని ఎస్పీ తెలిపారు. ఈ సమయంలో ఎన్నికల సభలు, సమావేశాలు, ఇంటింటా ప్రచారం, లౌడ్‌స్పీకర్ వినియోగం, ర్యాలీలు, బైక్ ర్యాలీలు పూర్తిగా నిషేధం. అని అన్నారు. ఎన్నికలు శాంతియుతంగా నిర్వహించేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక పహార, నిఘా బృందాలు, ఏరియా డామినేషన్ పార్టీలు, రూట్ మొబైల్, స్ట్రైకింగ్ ఫోర్స్ తో కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రెండో విడత ఎన్నికల కోసం 665 మంది పోలీసు అధికారులు, సిబ్బంది, 197 మంది ఇతర శాఖల సిబ్బంది( ఫారెస్ట్, సింగరేణి, ఎక్సైజ్, ట్రాన్స్ కో, ఎ.సి.బి శాఖలు ) మొత్తం 862 మందిని నియమించి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. ఈరోజు సాయంత్రం 5 గంటల నుండి ఎన్నికలు పూర్తయ్య వరకు 163 BNSS (144 సెక్షన్ ) అమల్లో ఉంటుందని, ఎన్నికల కేంద్రాల పరిసరాల్లో 100 మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా ఆ పైగా వ్యకులు గుంపులు గుమికూడరాదు . అభ్యర్థులు, పార్టీ కార్యకర్తలు అక్కడ సమూహాలుగా ఉండకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈరోజు సాయంత్రం 5 గంటల నుండి మద్యం దుకాణాలు మూసి ఉంచాలని అన్నారు. పోలింగ్‌కు 48 గంటల ముందు నుండి ఏ విధమైన ప్రచార కార్యక్రమాలు, ర్యాలీలు, సమావేశాలు నిర్వహించడం పూర్తిగా నిషేధం. ఎన్నికల ఫలితాలు అనంతరం ఎలాంటి విజయోత్సవ ర్యాలీలకు, బైక్ ర్యాలీలకు, అనుమతి లేదని, మూడో విడత ఎన్నికలు పూర్తయిన అనంతరం సంబంధిత అధికారులు నిర్దేశించిన తేదీలలో మాత్రమే విజయోత్సవ సంబరాలు నిర్వహించుకోవచ్చు. వారు. తెలిపారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిష్పక్షపాతంగా జరిగేందుకు ప్రజలు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని, ఏవైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు.

# మాట తప్పిన మాటల గారడి ప్రభుత్వం..

- **కూటమి ప్రభుత్వంలో మాటలు తప్ప చేతలు లేవు..!**

**నేటి సాక్షి అన్నమయ్య జిల్లా, శర్మ, డిసెంబర్ 12:** అన్నమయ్య జిల్లా :-: కూటమి పాలనలో విద్యారంగం సర్వనాశనమయ్యిందని వైయస్ఆర్‌సీపీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ రవిచంద్ర మండిపడ్డారు. శుక్రవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈ కూటమి ప్రభుత్వంలో విద్యార్థులకు అన్ని కష్టాలే. ఎన్నికలకు ముందు విద్యార్థులకు ఇచ్చిన హామీ ఒకటి. తీరా అధికారంలోకి వచ్చాక ఆ హామీలన్నీ గంగ పాలే. గత ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విద్యార్థుల భవిష్యత్తుకు రూపుదిద్దేందుకు ఎన్నో సంస్కరణలు కలిగిన పథకాలను తీసుకొచ్చారు. పాఠశాలలు ప్రారంభం కాగానే స్కూల్ బ్యాగ్ తో సహా వాళ్లకు కావాల్సిన సామాగ్రి అంత అందించారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పిల్లలకు నాసిరకమైన బ్యాగులు సరఫరా చేసింది. క్వాలిటీ గల స్కూల్ బ్యాగులు అందించటం చేతగాని మంత్రి నారా లోకేష్ అంటూ రవిచంద్ర దుయ్యబట్టారు. "పాఠశాలల్లో జరుగుతున్న అవినీతిని ఈ కూటమి ప్రభుత్వంలో ఆజ్యం పోశారు. మూడు దశల్లో తనిఖీలు చేసి బ్యాగులు ఇచ్చామన్న లోకేష్ ఒకసారి ఆ బ్యాగులను చూసి మాట్లాడాలి. కూటమి ప్రభుత్వంలో మాటలు తప్ప చేతలు లేవు. కమీషన్ల కోసం కక్కుర్తి పడి నాసిరకమైన బ్యాగులు అందించారు. నారా లోకేష్ చెప్పిన మాటలకు, విద్యార్థులకు ఇచ్చిన బ్యాగులకు చాలా తేడా ఉంది. రూ.953 కోట్లు ఖర్చు చేశామనే పేరుతో పెద్ద ఎత్తున అవినీతి చేశారు. జగన్ హయాంలో అత్యంత నాణ్యమైన బ్యాగులు అందించారు. జగన్ హయాంలో ఇచ్చిన బ్యాగులనే ఇప్పటికే విద్యార్థులు వాడుతున్నారు. మూడు దశల్లో తనిఖీ చేశామని చెప్పిన లోకేష్ ఇప్పుడు ఏం సమాధానం చెప్తారంటూ రవిచంద్ర ప్రశ్నించారు. ఒక్కో బ్యాగు మీద రూ.2,270లు ఖర్చు చేసి ఇలాంటి నాసిరకం



అందిస్తారా. పిల్లలకు సరైన బూట్లు కూడా అందించలేని మాటల గారడి ప్రభుత్వమిది. నాడు - నేడు కింద జగన్ స్కూళ్లు బాగు చేశారు. ఇంగ్లీషు మీడియం ప్రవేశ పెట్టారు. కానీ చంద్రబాబు ప్రభుత్వం వచ్చాక విద్యారంగాన్ని సంక నాకించారు. సరైన బ్యాగులనే పంపిణీ చేయలేని కూటమి ప్రభుత్వం మరి విద్యార్థులకు ఎలా విద్యాబుద్ధులు నేర్పుతుందని ఇవన్నీ చూస్తుంటే చేతగాని మంత్రి లోకేష్ అంటూ రవిచంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు..

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శనివారం
13 డిసెంబర్ 2025



# తిరునగరిలో ఎస్ఎఫ్ఐ ర్యాలీ-కదం తొక్కిన విద్యార్థి లోకం




**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :**నిత్యం గోవింద నామాలు వినిపించే తిరునగరం తిరుపతిలో శుక్రవారం విద్యార్థుల స్ఫూర్తి నినాదాలతో మారు మ్రోగింది. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలు సందర్భంగా కేంద్ర, రాష్ట్ర, నాయకత్వ ఆధ్వర్యంలో విద్యార్థులు భారీ స్థాయిలో ర్యాలీ నిర్వహించారు. భారత విద్యార్థి సమైక్య ( ఎస్ఎఫ్ఐ) 25వ రాష్ట్ర మహాసభలను 12, 13,14 తేదీలలో మూడు రోజులు పాటు తిరుపతిలో నిర్వహిస్తున్నారు. రాష్ట్ర మహాసభలు ప్రారంభం సందర్భంగా మొదటి రోజు తిరుపతి నగరంలో విద్యార్థులు భారీ ప్రదర్శన నిర్వహించారు. విద్యా కేంద్రంగా ఎదుగుతున్న తిరుపతిలో విద్యార్థులు ఉదయం 8 గంటలకే శ్రీ వెంకటేశ్వర ఆర్ట్స్ కళాశాల ముంగిటకు చేరుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఉద్యమ స్ఫూర్తి గీతాలను ఆలపిస్తూ యువతను ఉత్తేజపరిచారు. సరిగ్గా 11 గంటలకు ఐన్ స్టీన్ విగ్రహం నుంచి వేలాదిమంది విద్యార్థులతో ఎస్ఎఫ్ఐ కేంద్ర నాయకత్వం ముందు నడవగా విద్యార్థుల భారీ ప్రదర్శన ప్రారంభమైంది. క్రమశిక్షణకు మారుపేరైన ఎస్ఎఫ్ఐ వాలంటరీల భద్రత నడుమ, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకత్వ పర్యవేక్షణలో ప్రారంభమైన ఈ ర్యాలీ కదిలింది. కామ్రేడ్ కొట్టవిట్టం పెంచలయ్య విప్లవ జ్యోతి వాహనం ముందు కదలగా దాని వెనకే జాతీయ నాయకుల్లో స్ఫూర్తి దాతలు చిత్రపటాలతో బాలికలు అనుసరించగా, ఎస్ఎఫ్ఐ వాలంటరీలు వెంటరాగా, డప్పుల దరువులతో, సాంస్కృత కళారూపాలతో, దేశాన్ని, యువత జీవితాన్ని ఛిద్రం చేస్తున్న కాషాయి పార్టీ ఆగడాలను తలపించే వేషధారణలతో, ఎస్ఎఫ్ఐ కేంద్ర నాయకత్వం ముందు నడవగా వారు వెనువెంటే రాష్ట్ర నాయకత్వం విద్యార్థి లోకం కదిలింది. విద్యార్థి కెరటాలతో మహాసముద్రాన్ని తలపించేలా ఈ భారీ ప్రదర్శన 3 కిలోమీటర్లు దూరం సుమారు రెండు గంటల పాటు సాగింది. బాలాజీ కాలనీలోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలు వేసిన తరువాత టౌన్ క్లబ్ సర్కిల్, మహతి ఆడిటోరియం, తిరుపతి క్రైమ్ పోలీస్ స్టేషన్, పాత జ్యోతి థియేటర్, రామకృష్ణ డీలాక్స్ సర్కిల్, స్విమ్స్ ఎదుట ఉన్న వాల్మీకి సర్కిల్ మీదగా తిరుపతి కార్పొరేషన్ కార్యాలయం ఎదురుగా ఉన్న నెహ్రూ మున్సిపల్ హై స్కూల్ మైదానం వరకు విద్యార్థుల ర్యాలీ ఉద్యమ స్ఫూర్తిని రగిలించే నినాదాలతో సాగింది. పిల్లలనుంచి వృద్ధుల వరకు రెట్టించిన ఉత్సాహాన్ని నింపింది ఈ మహా ర్యాలీ. అనంతరం ఎస్ఎఫ్ఐ రాష్ట్ర 25వ మహాసభల సందర్భంగా మొదటి రోజు ఏర్పాటు చేసిన బహిరంగ సభ ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షులు ఆదర్శ యం సాజీ, ప్రధాన కార్యదర్శి శ్రీజన్ భట్టాచార్య, రాష్ట్ర అధ్యక్షుడు రామ్మోహన్ రావు, ప్రధాన కార్యదర్శి ప్రసన్నకుమార్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అక్బర్ భగత్ రవి, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర జిల్లా పూర్వ నాయకులు, ఎస్ఎఫ్ఐ సభ్యులు ప్రతినిధులు, విద్యార్థులు భారీ ఎత్తున హాజరయ్యారు.

# ప్రధాని నరేంద్ర మోధీ అధ్యక్షతన కేబినెట్ సమావేశం

- రాష్ట్రాలకు పండిన పంట..
- భారీగా నిధులు కేటాయింపులు..
- ఇక్కపై మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు - 'పూజ్య బాపు గ్రామీణ రోజ్‌గార్ యోజన'..
- దేశవ్యాప్తంగా 57 కొత్త కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం..
- ఉమ్మడి రాష్ట్రాలకు చెరి సగం..




**నేటి సాక్షి అన్నమయ్య జిల్లా, శర్మ, డిసెంబర్ 12 :** అన్నమయ్య జిల్లా :-: భారతదేశ ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన శుక్రవారం జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో పలు సంచలన నిర్ణయాలు తీసుకున్నారు. 2027 జనగణన, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పు వంటి పలు కీలక నిర్ణయాలను తీసుకున్నారు. ఈ మేరకు కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్ మీడియా సమావేశం నిర్వహించారు. మంత్రి వర్గంలో తీసుకున్న అంశాలను మీడియాకు వివరించారు.

## కీలక నిర్ణయాలు ఇవే..

1. 2027లో రెండు విడతల్లో జరగనున్న జనగణన కోసం రూ.11,718 కోట్ల బడ్జెట్‌ను కేబినెట్ ఆమోదించింది. ఈ జనగణనను డిజిటల్ టెక్నాలజీని ఉపయోగించి నిర్వహించనున్నారు. 2. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు 'పూజ్య బాపు గ్రామీణ రోజ్‌గార్ యోజన' గా మారుస్తూ నిర్ణయం తీసుకున్నారు. 3. ఈ పథకం కింద ఒక కుటుంబానికి ఏడాదికి ఉన్న గరిష్ఠ పని దినాలను 100 నుంచి 120 రోజులకు పెంచింది. రోజు కూలీని రూ.240గా నిర్ణయించింది. రూ.1.51 లక్షల కోట్లు కేటాయింపు ఇస్తున్నట్టు ప్రకటించారు. 4. బొగ్గు గనుల్లో పలు సంస్కరణలు తీసుకురావడానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. 5. పీఎం కిసాన్ సమ్మాన్ యోజన. ఈ పథకం కింద అందించే మొత్తాన్ని రూ.6,000 నుంచి రూ.10,000 వరకు పెంచాలని నిర్ణయం తీసుకుంది. 6. దేశవ్యాప్తంగా 57 కొత్త కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇందులో ఉమ్మడి రాష్ట్రాలకు గాను సరి సగం తెలంగాణకు 4, ఆంధ్రప్రదేశ్ కి 4 మంజూరు చేసింది. 7. నాలుగు కీలకమైన రైల్వే ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. 8. సహకార రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి NCDC కింద రూ.2,000 కోట్ల ఆర్థిక సహాయం అందించనున్నట్టు తీర్మానించారు. 9. పీఎం కిసాన్ సంపద యోజన.. ఈ పథకానికి రూ.6,520 కోట్లు కేటాయింపు. 10. క్వాంటం టెక్నాలజీ పరిశోధన, అభివృద్ధిని ప్రోత్సహించడానికి అదనంగా రూ.4,000 కోట్ల నిధులు కేటాయింపుగా నిర్ణయం తీసుకున్నారు. 11. మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ లకు బ్యాంకుల నుంచి సులభంగా రుణాలు లభించేందుకు వీలుగా రూ.15,000 కోట్లతో కొత్త క్రెడిట్ గ్యారెంటీ పథకానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. 12. దేశంలోని డిజిటల్ మౌలిక సదుపాయాలను రక్షించడనాకి సైబర్ దాడులను నిరోధించడానికి సైబర్ సెక్యూరిటీ పాలసీకి ఆమోదం తెలిపారు. 13. సెమీకండక్టర్ తయారీని ప్రోత్సహించేందుకు రూ.12,000 కోట్లు కేటాయింపు. కొత్త సెమీకండక్టర్ తయారీ కర్మాగారాలను నెలకొల్పే సంస్థలకు ఆర్థిక సహాయం పెంపు గా తీర్మానించారు. 14. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద అదనంగా 1.5 కోట్ల గృహాలను నిర్మించడానికి ఆమోదం తెలిపారు. 15. చిన్న ఉపగ్రహాలను ప్రయోగించడానికి వీలుగా తమిళనాడులోని కులశేఖరపట్నం వద్ద కొత్త ప్రయోగ వేదిక నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. 16. 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమాన్ని రక్షణ రంగంలో బలోపేతం చేయడానికి, రక్షణ రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల పరిమితి పెంపు దిశగా ప్రకటించారు. 17. దేశంలోని మారుమూల ప్రాంతాలకు సైతం వైద్య సేవలను అందించడానికి నేషనల్ టెలి - మెడిసిన్ నెట్‌వర్క్ ఏర్పాటుకు ఆమోదం తెలిపారు. 18. నీటి పారుదల పథకాలకు జాతీయ మిషన్ ఏర్పాటు చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. 50 ప్రధాన, మధ్యస్థ నీటిపారుదల ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయడానికి రూ.35,000 కోట్లతో ఒక కొత్త జాతీయ మిషన్‌ను ప్రారంభించేందుకు కేబినెట్ లైన్ క్లియర్ చేసింది. 19. భారత్ నెట్ ప్రాజెక్ట్ కింద ఇంటర్నెట్ సేవలు అందించాలని ఇందుకోసం అదనంగా రూ.8,000 కోట్ల నిధులు కేటాయింపు దశగా తీర్మానం చేశారు. 20. రాష్ట్రాల ఆర్థిక బలోపేతం కోసం ప్రత్యేక ప్యాకేజీ. ఇందులో భాగంగా రాష్ట్రాలు తమ మూలధన పెంచుకోవడానికి వడ్డీ లేని రుణాల రూపంలో రూ.1.3లక్షల కోట్ల ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు..

# కుప్పం బాదూరులో ఘనంగా రైతు సదస్సు



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) రామచంద్రాపురం :** మండలంలోని కుప్పం బాదూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం అనుబంధంగా శ్రీ మేకపాటి గౌతమ్ రెడ్డి వ్యవసాయ కళాశాల విద్యార్థినులు , ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం తిరుపతి ఆధ్వర్యంలో రైతు సదస్సు ఘనంగా జరిగింది ఈ సదస్సులో ముఖ్య అతిథులుగా దక్షిణ మండల వ్యవసాయ సహ పరిశోధన సంచాలకులు డాక్టర్ వి సుమతి మాట్లాడుతూ రైతులకు ప్రకృతి , సేంద్రియ వ్యవసాయం ప్రాముఖ్యత, పురుగు మందులు, రసాయనిక ఎరువులు వినియోగం తగ్గించుకుంటూ క్రమంగా ప్రకృతి మరియు సేంద్రియ వ్యవసాయం పద్దతిలో పంటలు సాగు చేస్తూ ప్రజల ఆరోగ్యం పర్యావరణ సమతుల్యతను కాపాడాలని సూచించారు శ్రీ మేకపాటి గౌతమ్ రెడ్డి వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ కృష్ణారెడ్డి కుప్పం బాదూరు, వేమూరు, బుచ్చి నాయుడు పల్లి గ్రామాల్లో విద్యార్థినులతో కలిసి పలు పంట సాగు విధానం రైతులకు అవగాహన కల్పించారు రైతు సమస్యలపై భవిష్యత్తులో వారికి మంచి అనుభవానికి ఉపయోగపడుతుందని తెలిపారు ఈ సదస్సులో స్థానిక టిడిపి మండల పార్టీ అధ్యక్షులు మేకల తిరుమలరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వ్యవసాయ అనుబంధంగా పలు రైతులకు పలు పథకాలను సబ్సిడీలను అందిస్తున్ననదని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని కోరారు అదేవిధంగా మండల వ్యవసాయ అధికారులు , శాస్త్రవేత్తలు సలహాలను పాటిస్తూ మంచి దిగుబడులు పొంది రైతులు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు కుప్పం బాదూరు నుండి అభ్యుదయ రైతు నాదముని మాట్లాడుతూ ప్రస్తుతం రైతులు సేంద్రియ వ్యవసాయం వైపు మొగ్గ చూపుతున్నారని అందులో ప్రధానంగా కలుపు, చీడ పీడల సమస్యలను చీడ పీడ సమస్యలను అధికమించేందుకు తగిన పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించాలని శాస్త్రజ్ఞులను కోరారు రామచంద్రపురం మండల వ్యవసాయ అధికారిణి మమత, తిరుపతి రూరల్ మండలం వ్యవసాయ అధికారి సుబ్బారావు లు రైతులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరంగా వివరించారు ఈ సదస్సులో భాగంగా పలు పంట సాగు విధానాలు, సమగ్ర వ్యవసాయం, జీవన ఎరువులు, నూతన రకాల వివరాలకు సంబంధించిన విజ్ఞానాన్ని అందిస్తూ చక్కని వ్యవసాయ ప్రదర్శన ఏర్పాటు చేయగా పలువురు రైతులు, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు సందర్శించారు ఈ కార్యక్రమంలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో వివిధ విభాగాలకు చెందిన ప్రధాన శాస్త్రవేత్తలు డాక్టర్ మురళీకృష్ణ, డాక్టర్ ప్రతిమ, డాక్టర్ నాగ మాధురి, డాక్టర్ జాన్ రైతులకు పలు సూచనలు చెప్పారు ఈ కార్యక్రమంలో గ్రామీణ వ్యవసాయం అనుభవం కోఆర్డినేటర్ డాక్టర్ కదిరి మోహన్, డాక్టర్ సునీత, గ్రామీణ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసరావు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సృజన కుమారి, రైతులు, మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు

# వైష్ణవి దేవి ఆలయంలో భక్తి శ్రద్ధలతో శుక్రవారం పూజలు



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి డిసెంబర్ 12 :** పుంగునూరు నియోజవర్గం చౌడేపల్లి మండలంలోని పుదిపట్ల గ్రామంలో గల స్వయంభు శ్రీ వైష్ణవి దేవి ఆలయంలో మార్గశిర మాసం, అష్టమి తిది, శుక్రవారం సందర్భంగా స్వయంభు శ్రీ వైష్ణవి దేవికి ,అభయాంజనేయ స్వామికి ,నాగభైరవ స్వామికి, ఉదయమే ఆలయ అర్చకురాలు శ్రావణి పంచామృత అభిషేకం చేసి అనంతరం అమ్మవారిని రంగు రంగు పూలతో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు అష్టమి సందర్భంగా నాగ భైరవ స్వామి సన్నిధిలో భక్తులు పంచ దీపారాధనలు సమ ర్పించుకున్నారు. కుజదోషం, సర్పదోషం, వివాహం కాని వారు ,సంతానం లేనివారు, అనారోగ్యంతో ఉన్నవారు నాగభైరవ స్వామికి అష్టమి రోజున పంచదీపారాధన సమర్పించుకుంటారు. చౌడేపల్లి ,పుంగనూరు, మదనపల్లి, చుట్టుపక్కల గ్రామ ప్రజలు అమ్మవారిని దర్శనం చేసుకున్నారు హైదరాబాదుకు చెందిన శ్రీకాంత్ ,ధర్మపత్ని ఉమామహేశ్వరి ఉభయ దారులుగా వ్యవహరించారు .ఆలయ ధర్మకర్త వినోద్ కుమార్ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

# స్థానిక ఎన్నికల నేపథ్యంలో నిషేధాజ్ఞలు

**నేటి సాక్షి ప్రతినిధి శంకర్పల్లి న్యూస్ :** గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతలను కాపాడేందుకు సైబరాబాద్ పోలీసు కమిషనరేట్‌లోని రాజేంద్రనగర్ జోన్‌లోని పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో నిషేధాజ్ఞలు అమలు చేయనున్నట్లు రాజేంద్రనగర్ జోన్ డీసీపీ యోగేష్ గౌతమ్, ఐపీఎస్ తెలిపారు. డిసెంబర్ 14న (ఫేజ్-2) జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో భారతీయ న్యాయ సంహిత (BNSS) సెక్షన్ 163 ప్రకారం ఐదుగురికి మించి గుమికూడవద్దని ఆదేశాలు జారీ చేశారు. చేవెళ్ల, షాబాద్, మొయినాబాద్, మోకిల, శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్ల పరిధిలోని మొత్తం 109 పోలింగ్ కేంద్రాల వద్ద, పోలింగ్ ప్రాంతాలకు 100 మీటర్ల పరిధిలో ఈ నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని తెలిపారు. ఫేజ్-2కు సంబంధించి డిసెంబర్ 13 ఉదయం 5 గంటల నుంచి డిసెంబర్ 15 ఉదయం 5 గంటల వరకు నిషేధాజ్ఞలు కొనసాగుతాయని పేర్కొన్నారు. ఈ కాలంలో ప్రజా సమావేశాలు, అక్రమ గుమికూడడం పూర్తిగా నిషేధం ఉంటుందని స్పష్టం చేశారు. ఈ నిషేధాజ్ఞలను ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

# బిజెపి ప్రభుత్వం ద్వారానే పేదలకు సంక్షేమ పథకాలు

## మహబూబ్నగర్ ఎంపీ డీకే అరుణమ్మ



**నేటి సాక్షి నారాయణపేట డిసెంబర్ 12 :** కేంద్ర ప్రభుత్వం ద్వారానే నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని మహబూబ్నగర్ జిల్లా ఎంపీ డీకే అరుణమ్మ అన్నారు. శుక్రవారం నాడు నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో ఇంద్ర గాంధీ చౌరస్తాలో ప్రజలను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పాలనలో నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఆమె గుర్తు చేశారు. నిరుపేదల కోసం ఉచితంగా విద్యుత్ సౌకర్యం రుణ సౌకర్యం, ఉచితంగా వైద్య సేవలు రోడ్డు సౌకర్యాలు ప్రతి గ్రామానికి రోడ్లు ఎల్ఈడి లైట్లు ఎంపీ నిధుల ద్వారా ప్రతి గ్రామానికి నిధుల కేటాయింపు చేస్తున్న ఘనత కేంద్ర ప్రభుత్వానికి దక్కిందని ఆమె గుర్తు చేశారు గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందాలంటే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లో గ్రామ సర్పంచ్ గా నిలబడిన అభ్యర్థులకు భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను ఆమె కోరారు. మరికల్ గ్రామంలో స్థానిక ఎన్నికల్లో గ్రామ సర్పంచ్ అభ్యర్థి సీమ శివకుమార్ కు నిలబెట్టడం జరిగిందన్నారు సీమ శివకుమార్ గుర్తు ఫుట్బాల్ గుర్తు కేటాయించడం జరిగిందని ఆమె గుర్తు చేశారు. మరికల్ అభివృద్ధి చెందాలంటే ఫుట్బాల్ గుర్తుకే తమ అమూల్యమైన ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి పార్టీ నాయకులు మరికల్ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# ఎన్ఆర్ఐ కళాశాలల పరిమితులను రద్దు చేయాలి



- ఐక్య విద్యార్థి సంఘం డిమాండ్
- (వైయస్సార్ ఎస్ యు, ఎన్ ఎస్ యు ఐ, ఏఐఎస్ఎఫ్, ఎన్ ఎల్ ఎస్ ఏ, ఎస్ఎఫ్ఐ, ఏపీ విహెచ్ఎస్, బీడీఎస్, ఎం ఎస్ జె)

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** చదువుల ఒత్తిడి భరించలేకనే మొదటి సంవత్సరం చదువుతున్న కుప్పం ప్రాంతానికి చెందిన జశ్విన్ అనే విద్యార్థి ఆత్మహత్య యత్నంకు పాల్పడ్డాడు. పదో తారీఖున ఉదయం 8 గంటల ప్రాంతంలో తిరుపతి నగరం నడిబొడ్డున ఉన్నటువంటి ఎన్నారై కళాశాల యందు విద్యార్థి మొదటి సంవత్సరం బైపిసి చదువుతున్నాడు .ఈ విద్యార్థిపై అక్కడున్నటువంటి కళాశాల అధ్యాపక బృందంలో ఒక వ్యక్తి కులం పేరుతో దూషించడం నువ్వు చనిపోతే ఎవరికి నష్టం లేదనడం నువ్వు చనిపోతే ఒకరోజు కళాశాలకు సెలవు వస్తుందని చెప్పడం ఆ విధంగా మానసికంగా వేధించడం చదువుల ఒత్తిడి తీసుకొని రావడం ఈ ప్రయత్నంలో భాగంగా ఆ విద్యార్థి ఆత్మహత్య ప్రయత్నం చేయడం జరిగింది. కళాశాల యాజమాన్యం విద్యార్థి తల్లిదండ్రులకు తప్పుడు సమాచారం ఇచ్చి వారి నుంచి డబ్బులు పంపమని ఫోన్ ద్వారా చెప్పడం జరిగింది తల్లిదండ్రులు అక్కడి నుంచి వెంటనే తిరుపతికి చేరుకొని ఆసుపత్రికి వెళ్లడం జరిగింది అక్కడికి పోయేంతవరకు తల్లిదండ్రులకు తమ కుమారుడు ఆత్మహత్యాయత్నం చేశాడని విషయం కూడా తెలియదు .ఇప్పటికైనా కళాశాలలు విద్యార్థులపై ఒత్తిడి తీసుకొని రావడం తగ్గించాలని విద్యార్థి సంఘాలు కళాశాల ఎదుట ధర్నా నిర్వహించడం జరిగింది .విద్యార్థికి న్యాయం జరిగేంత వరకు పోరాటం కొనసాగిస్తామని ఇలాంటి సంఘటనలు మళ్ళీ జరగకూడదని విద్యార్థి సంఘ నేతలు కళాశాల ఎదుటనే బయటాయించడం జరిగింది. విద్యార్థి సంఘాలు కళాశాల ముందు రెండు గంటలు ధర్నా నిర్వహించిన కళాశాల యజమాన్యం నుంచి స్పందన కరువైంది ఆ తరువాత అకాడమిక్ సీఈవో అక్కడికి చేరుకొని విద్యార్థికి మెరుగైనటువంటి వైద్యం అందిస్తామని ఇలాంటివి మళ్లీ జరగకుండా జాగ్రత్త పడతామని విద్యార్థికి రెండు సంవత్సరాల ఫీజు కూడా భరిస్తామని తల్లిదండ్రులకు భరోసా ఇచ్చేంతవరకు అక్కడే విద్యార్థి సంఘం నేతలు అక్కడే ఉన్నారు .ఇప్పటికైనా కూటమి ప్రభుత్వ పెద్దలు కార్పొరేట్ కళాశాలలపై దృష్టి సాధించాలని ఇలాంటి సంఘటనకు సంబంధించినటువంటి కళాశాల యాజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని విద్యార్థి సంఘ నేతలు డిమాండ్ చేశారు .ఇప్పటికైనా తల్లిదండ్రులు తమ పిల్లలను చేర్చేటువంటి కళాశాలలు సందర్శించి అక్కడున్నటువంటి వసతులను పరిశీలించి తమ బిడ్డల భవిష్యత్తును కాపాడుకోవాలని విద్యార్థి సంఘం నేతలు తల్లిదండ్రులను కోరారు . కార్యక్రమంలో ఐక్య విద్యార్థి సంఘం నేతలు డాక్టర్ బి ఓబుల్ రెడ్డి, స్వరూప్ కుమార్ ,శివ బాలాజీ, ప్రవీణ్, చెంగల్ రెడ్డి,ప్రేమ్ కుమార్ ,సుందర రాజు ,తేజ ,యుగంధర్ ,సుధాకర్ ,యశ్వంత్ రెడ్డి ,గూడూరు రఫీ ,ప్రదీప్ ,పునీత్ ,వినోద్, నితిన్, నీరజ్ రెడ్డి ,వెంకట్ నాయక్ ,వరుణ్ ,కరుణాకర్ ,ముని ,తదితరులు పాల్గొన్నారు.

# భారీ ఊరేగింపు కత్తెర గుర్తుకు జేజేలు పలికిన జనం

గెలుపు దిశగా పుల్లెల లక్ష్మణ్



**నేటి సాక్షి గన్నేరువరం (బుర్ర అంజయ్య గౌడ్):** గన్నేరువరం మండల కేంద్రంలో శుక్రవారం రోజున పుల్లెల లక్ష్మణ్ ఎన్నికల ప్రచారం లో ప్రజలు పుల్లెల లక్ష్మణ్ కు బ్రహ్మరథం పట్టారు. అనంతరం ర్యాలీగా బయలుదేరి పురవీధుల గుండా భారీ ఊరేగింపు తీయడం జరిగింది ఈ సందర్భంగా పుల్లెల లక్ష్మణ్ గతంలో సర్పంచ్ గా ఉన్నప్పుడు నూతన వారసంత వైకుంఠధామ పల్లె ప్రకృతి వనం సిసి రోడ్లు డ్రైనేజీలు గ్రామంలో ప్రతిరోజు రెండు పూటల మంచినీటి సౌకర్యం అదనంగా విద్యుత్ స్తంభాలను అమర్చినట్లు తెలిపారు. గ్రామ ప్రజలు సహకరించి భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు.

# ఇంటింటా ప్రచారంలో దూసుకుపోతున్న....

యా ల్ల రామ్ రెడ్డి రామ్ రెడ్డి

**నేటి సాక్షి గన్నేరువరం : (బుర్ర అంజయ్య గౌడ్ ):** మండలంలోని వారు వెల్ల గ్రామ సర్పంచ్ అభ్యర్థియాళ్ల ఎన్నికల ప్రచారంలో ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు శుక్రవారం ఉదయం మాజీ సర్పంచ్ లు తీగల మోహన్ రెడ్డి బద్దం తిరుపతిరెడ్డి తన మద్దతుదారులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు తన ఉంగరం గుర్తు ను చూపిస్తూ ప్రతి ఒక్కరిని పలకరిస్తూ తన ఉంగరం గుర్తును కండవాలను మెడలో వేసుకొని ప్రతి వార్డులో తనదైన శైలితో ప్రచారం చేస్తున్నారు

# దుబాయ్ క్రిస్మస్ సంబరాలకు ఎలమంచిలి ప్రవీణ్ కు ఆహ్వానం



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** యూఏఈ దేశంలోని లోని దుబాయ్ నందు జరిగే క్రిస్మస్ సంబరాల కోఆర్డినేటర్ నీలా శామ్యూల్ రత్నం మాట్లాడుతూ క్రిస్మస్ సంబరాలలో భాగంగా యోహెూవా షాలోమ్ ప్రార్థన మందిరం స్త్రీల క్రిస్మస్ ఆరాధన కార్యక్రమానికి ముఖ్య ప్రసంగీకులుగా బిషప్స్ కౌన్సిల్ ఆంధ్ర ప్రదేశ్ ,చైర్మన్ డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ కు ఆహ్వానం అందిందని తెలిపారు . ఈ సందర్భంగా ఆ చర్చి పాస్టర్ రెవరెండ్ సంపద రావు ఆడిదల మరియు పాస్టర్ నల్లి మోహనరావు డిసెంబర్ 14వ తేదీ ఆదివారం 12 గంటల నుండి రెండున్నర గంటల వరకు ఈ కార్యక్రమం జరగనున్నదని అనంతరం గ్రాండ్ ఎక్సెల్సి యర్ హెూటల్ నందు విందు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అదే రోజు అనగా 14 12 2025 మధ్యాహ్నం రెండు గంటల నుండి నాలుగున్నర గంటల వరకు యూఏఈ దేశంలోని దుబాయ్ కెరీర బిల్డింగ్ నందు గల ఫెయిత్ ఫుల్ గాస్పెల్ కరామ చర్చ్ నందు ముఖ్య ప్రసంగీకులుగా డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ గారిని ఆ చర్చి పాస్టర్ సరేలే యేసు మరియు సిస్టర్ మేరీ జ్యోతి గారు ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి బ్రదర్ ప్రవీణ్ బ్రదర్ చే దేవుని సంగీత ఫిబ్రవరి ఉంటుందని తెలిపారు. ప్రోగ్రాం కోఆర్డినేటర్ నీల శామ్యూల్ మాట్లాడుతూ 12 వ తేదీ నుండి 18 వ తేదీ వరకు డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ గారు పలు కార్యక్రమాలలో పాల్గొని ఉన్నారని తెలిపారు.

# రాహుకాల అభిషేకంలో పాల్గొన్న భక్తులు



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి డిసెంబర్ 12 :** పుంగనూరు నియోజవర్గం చౌడేపల్లి మండలంలోని దిగుపల్లి పంచాయతీ ప్రముఖ పుణ్యక్షేత్రం బోయకొండ గంగమ్మ దేవస్థానం లో శుక్రవారం లోక సుభిక్షం కోరుతూ రాహుకాల అభిషేకాన్ని సాంప్రదాయపద్ధంగా నిర్వహించారు. ఉదయాన్నే ప్రధాన అర్చకులు వేద పండితుల ఆధ్వర్యంలో అమ్మవారికి విశేష అభిషేకము అలంకరణ గావించారు.అనంతరం రాహుకాల సమయంలో దంపతుల సమక్షం నందు రాహుకాల అభిషేకాన్ని నిర్వహించారు. పాత కళ్యాణ కట్ట వద్ద భక్తులకు శుక్రవారం ఉచిత అన్న ప్రసాద శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమం లోఆలయ సూపరింటెండెంట్ రామనాథం, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే..



- 200 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేస్తాం....
- మరికల్ లో కాంగ్రెస్ కార్యకర్తల భారీ ర్యాలీ...
- నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి...

**నేటి సాక్షి, నారాయణపేట, డిసెంబర్ 12 :**తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం సోనియా గాంధీ అని నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మరికల్ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ గా గూప చెన్నయ్యను భారీ మెజార్టీతో ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలంటూ మరికల్ గ్రామంలోని ప్రతి వార్డులో భారీ ర్యాలీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నిర్వహించారు అనంతరం మరికల్ మండల కేంద్రంలోని ఇందిరాగాంధీ చౌరస్తాలో కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మరికల్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి భూపతి చెన్నయ్యను గెలిపిస్తే మరికల్ గ్రామానికి 200 ఇందిరమ్మ ఇండ్లను మంజూరుకు కృషి చేస్తానని సభలో ఆయన తెలిపారు. మరికల్ గ్రామంలోని 449 లో ఉన్న భూములకు త్వరలోనే రైతులకు భూపాస్ పుస్తకాలు ఇప్పిస్తామన్నారు. మరికల్ గ్రామంలోని ఆర్టీసీ బస్టాండ్ ముందు ఉన్న ఒకటో సర్వే నెంబర్లు మార్కెట్ యార్డ్ ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో నిరుపేదలకు రేషన్ కార్డులు ఉచిత కరెంటు సౌకర్యం ప్రజలకు సన్నబియ్యం పథకం ఉచిత బస్సు సౌకర్యం ఇందిరమ్మ చీరలు ఇందిరమ్మ గృహాలు రైతు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వమని ఆయన గుర్తు చేశారు. నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందాలంటే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ గా నిలబడిన సర్పంచ్ అభ్యర్థి గోపన్నయ్యకు భారీ మెజార్టీ ఓట్లతో ఉంగరం గుర్తుకు వేసి గెలిపించాలని బహిరంగ సభలో ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఎస్ సూర్య మోహన్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గొల్ల కృష్ణయ్య,మరికల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెలగొంది వీరన్న, ట్రైసన్ రాఘవేంద్ర, ఎన్ ఎస్ యు ఐ నాయకులు అన్వర్, రామకృష్ణ, రామకృష్ణారెడ్డి, గాజుల ఖతాల్ హుస్సేన్, ఎల్ రాములు, ఆనంద్ కుమార్ ,సురేందర్ గౌడ్, మరికల్ పట్టణ అధ్యక్షుడు హరీష్ కుమార్, గోవర్ధన్, బొంత మొగులయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తుకు గుడిబండ

- విద్యార్థుల జీవితాలతో చలగాటమా..
- పిల్లికి చెలగాటం - ఎలుకకు ప్రాణ సంకటం" అన్నచందంగా కూటమి ప్రభుత్వ వైఖరి..



**నేటి సాక్షి అన్నమయ్య జిల్లా, శర్మ, డిసెంబర్ 12 :** అన్నమయ్య జిల్లా :-: పదవ తరగతి పరీక్షల షెడ్యూల్ విద్యార్థుల భవిష్యత్తుకు గుదిబండగా మారుతోందని విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడొద్దని కూటమి ప్రభుత్వ వైఖరి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నట్టుందని పీలేరు నియోజకవర్గ సమాచార హక్కు చట్టం అధ్యక్షులు మద్దిరాళ్ళ మల్లికార్జున అన్నారు. పదవ తరగతి పరీక్షల షెడ్యూల్ ప్రకటనలోనూ కూటమి ప్రభుత్వం విఫలం చెప్పిందని ఆయన పేర్కొన్నారు. ఏపీలో షెడ్యూలు విద్యార్థుల భవితకు గండంగా మారుతుందని ఆయన పేర్కొన్నారు. షెడ్యూలు తేదీలు మార్పు చేయకపోతే విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు గడ్డు కాలమేనని తెలంగాణ షెడ్యూలు ముద్దు ఆంధ్ర షెడ్యూలు వద్దని టెన్త్ ఎగ్జామ్స్ షెడ్యూల్ ను వెంటనే మార్చాలని కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ విద్యార్థుల సంక్షేమం కోరి పరీక్షల షెడ్యూలును మార్చాలని విద్యావ్యవస్థ అవలంబిస్తున్న తీరుపై విద్యార్థులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని ఆయన మండిపడ్డారు. కూటమి ప్రభుత్వ పాలన అర కొర పాలన లానే అరకొర అర్థం పర్థం లేని షెడ్యూలు తో విద్యార్థులు ఇబ్బందులు పడుతారని కాబట్టి టెన్త్ పరీక్షల షెడ్యూలు ను తక్షణమే ఉపసంహరించుకో వాలని కూటమి ప్రభుత్వాన్ని పీలేరు నియోజకవర్గ సమాచార హక్కు చట్టం అధ్యక్షులు మద్దిరాళ్ళ మల్లికార్జున కోరారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ విద్యాశాఖ ప్రకటించిన పదో తరగతి పరీక్షల షెడ్యూలు పై విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు సైతం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారన్నారు. కుదించిన 7 పేపర్లను 16 రోజుల పాటు నిర్వహించడం సరికాదన్నారు. పరీక్షల షెడ్యూలు విద్యార్థుల భవిష్యత్తుకు గుడిబండగా మారిందన్నారు. సాధారణంగా పరీక్షల సమయం ప్రతి సబ్జెక్టుకు 5 రోజులు వ్యవధి సమయం తగ్గకుండా ఉండాలన్నారు. అలా కాకుండా వెంట వెంటనే పరీక్షల షెడ్యూలు సమయం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించడంతో ఇటు విద్యార్థులు అటు ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు అయోమయంలో పడి దిక్కు తోచని స్థితిలో ఉన్నారన్నారు. తగిన వ్యవధి సమయం కేటాయించకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఉత్కంఠకు లోనై బిడియంతో, మానసిక మనోవ్యదకు గురికాక తప్పదన్నారు. భయాందోళనలో విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. పరీక్షలు కూడా సరిగా రాయలేక నానా అవస్థలు పడక తప్పదన్నారు. విద్యార్థులకు విద్య దూరం అవుతుందన్నారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు ఆగమ్య గోచరంగా మారిందన్నారు. అపరిచితంగా పరీక్షలు షెడ్యూలు ప్రకటించడం శోచనీయంమన్నారు." పిల్లికి చెలగాటం - ఎలుకకు ప్రాణ సంకటం" అన్నచందంగా కూటమి ప్రభుత్వం తయారయిందన్నారు. విద్యార్థుల పరీక్షల షెడ్యూలు ప్రకటనలో "తుగ్లక్ "పాలనను తలపిస్తుందన్నారు. పాలన వైఫల్యానికి, నిర్లక్ష్యానికి ఇంతకంటే సాక్ష్యం కావాలా? ప్రస్తుతం ప్రకటించిన షెడ్యూలును నిలిపివేయాలన్నారు. అశాస్త్రీయంగా రూపొందించిన SSC పరీక్షల టైం టేబుల్ ను వెంటనే మార్చాలని డిమాండ్ చేశారు. టెన్త్ పరీక్షల షెడ్యూల్ (2026-MAR-16 నుంచి APR-1 వరకు) పై స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ మరియు విద్యాశాఖ మంత్రి వివరణ ఇవ్వాలన్నారు. స్టూడెంట్స్ రిక్వెస్ట్ తో పరీక్షల మధ్య తగినంత గ్యాప్ ఇవ్వాలన్నారు. CB SE, ఇతర బోర్డుల విధానాలను అధ్యయనం చేసి సైంటిఫిక్ గా షెడ్యూల్ రూపొందించాలన్నారు. మ్యాథ్స్, సైన్స్, సోషల్ కు ఎక్కువ రోజులు వ్యవధి ఇవ్వాలన్నారు. అందువలన స్టూడెంట్స్ ఏలాంటి ఒడిదొడుకులకు లోనవ్వకుండా, ఒత్తిడి లేకుండా, నెమ్మదిగా, నిర్భయంగా, నిదానంగా, ప్రశాంతంగా రివిజన్ చేసుకోవచ్చని పేర్కొన్నారు. అదే తెలంగాణలో అయితే ప్రతి సబ్జెక్టుకు వ్యవధి 5 రోజులకు తగ్గకుండా 2026 మార్చి14 నుంచి ఏప్రిల్ 16 వరకు 7 పేపర్లను 35 రోజుల పాటు పరీక్షలు నిర్వహించే విధంగా సమయంలో మార్పులు చేశారన్నారు. తెలంగాణ షెడ్యూల్ ను చూసైనా చూసైనా కూటమి ప్రభుత్వానికి కనువిప్పు కలగాలన్నారు. పక్క రాష్ట్రమైన తెలంగాణాను చూసి నేర్చుకునే దుస్థితికి ఆంధ్ర రాష్ట్రంలోని విద్యావ్యవస్థ దిగజారిందన్నారు. తెలంగాణా లో షెడ్యూల్ మాదిరే యథా తథంగా ఆంధ్రాలో కూడా పరీక్షలు కొనసాగించితే మంచిదన్నారు. అమెరికా, కెనడా విదేశీ పర్యటనలు ముగించుకొని వచ్చిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థుల సంక్షేమం కోరి షెడ్యూలును మార్చి విద్యార్థులను ఆదుకోవాలని మద్దిరాళ్ళ మల్లికార్జున విజ్ఞప్తి చేశారు..

# కార్మికులను మోసం చేస్తే తగిన బుద్ధి చెబుతాం

- అంగన్వాడీల సమ్మె కాలపు హామీలు అమలు చేయకుంటే అసెంబ్లీని ముట్టడిస్తాం..
- ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ & యూనియన్ హెచ్చరిక





**నేటి సాక్షి 12 నంద్యాల :** గత వైసిపి ప్రభుత్వ హాయంలో అంగన్వాడీ కార్మికుల 42 రోజుల పాటు నిర్బంధాలను ఎదుర్కొని మెరుపు సమ్మె చేయడం జరిగిందని సమ్మె హామీల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని అధికారంలోకి వచ్చినా కూటమి ప్రభుత్వం అమలు చేయడం లేదని తక్షణమే సమ్మె కాలపు హామీలు అమలు చేయాలని, లేనిపక్షంలో అసెంబ్లీ ముట్టడికి పిలుపునిస్తామని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి ఎం.రమేష్ బాబు ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పి.సుంకయ్య సిఐటియు జిల్లా అధ్యక్షులు యేసు రత్నం లు పిలుపునిచ్చారు.. శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా ఛలో కలెక్టరేట్ లో భాగంగా నంద్యాల కలెక్టర్ కార్యాలయాన్ని ఏఐటీయూసీ సీఐటీయూ సంఘాల జిల్లా నాయకులు జులేక,షేబా రాణి, ఆధ్వర్యంలో వందలాది మంది కలెక్టరేట్ ను ముట్టడించి విజయవంతం గా ఆందోళన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎం. రమేష్ బాబు,ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పి. సుంకయ్య సీఐటీయూ జిల్లా అధ్యక్షులు , యేసు రత్నం లు మాట్లాడుతు గత ప్రభుత్వం మాయమాటలు చెప్పి మోసపూరిత వాగ్దానాలతో అంగన్వాడీ కార్మికులను మోసం చేసిందని అందుకే ప్రభుత్వం కుప్ప కూలిపోయింది అన్నారు. కనీస వేతనం అమలు చేయడంలో విఫలం చెందిందని వారు విమర్శించారు.సమ్మె కాలం లో ప్రతిపక్షంలో ఉన్న టిడిపి ప్రభుత్వం మీకు అండగా ఉంటామని హామీ ఇచ్చి తీరా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నట్టేట మంచి తడి గుడ్డతో గొంతు కోస్తున్నారన్నారు. వేతనాలు పెంపుదల చేస్తామని హామీ ఇచ్చారని నేడు మహిళ కార్మికులను విస్మరిస్తున్నారని వారన్నారు..తక్షణమే కనీస వేతనం ఈ ప్రభుత్వమైన అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎందుకు హామీల అమలకు నోరు మెదపడం లేదని వారు ప్రశ్నించారు. పెండింగ్ లో ఉన్న మినీ వర్కర్లకు క్వాలిఫికేషన్ రిలాక్సేషన్ ఇచ్చి మె-యిన్ సెంటర్ లుగా మార్చాలన్నారు. హెల్పర్ల ప్రమోషన్లకు నిర్దిష్టమైన గైడ్లైన్లు రూపొందించి అమలు చేయాలన్నారు. అంగన్వాడీ వర్కర్స్ కీ సంక్షేమ పథకాల అమలు చేసి అన్ని యాప్ లను కలిసి ఒకే యాఫ్ గా మార్చాలని, అంగన్వాడీ సెంటర్ నిర్వాహనకు 5జీ ఫోన్లు ఇవ్వాలన్నారు. గ్రాట్యూటీ అమలుకు గైడ్లైన్స్ రూపొందించి పెండింగ్లో ఉన్న సూపర్వైజర్ పోస్ట్ లను భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు..పై డిమాండ్స్ తో పాటు గత సమ్మె కాలపు వాగ్దానాల అమలు చెయ్యాలని లేని పక్షంలో గత ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వానికి పడుతుందని అంగన్వాడీ కార్మికులు తలుచుకుంటే ప్రభుత్వం పై దండ యాత్ర చేస్తామని అసెంబ్లీ ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ ఏఐటియుసి సిఐటియు నంద్యాల జిల్లా నాయకులు వసుందర దేవి, సీత మహా లక్ష్మి,వెంకటసుబ్బమ్మ, చంద్రకళ,సునీత, ఎస్తేరమ్మ, స్వర్ణలత, ఏఐటియుసి సిఐటియు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు డి శ్రీనివాసులు, గౌస్, లక్ష్మన్, బుమన శ్రీనివాసులు,మద్దతుగా సీపీఐ నాయకులు మురళీధర్, హరినాథ్,ధనుంజయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షులు లక్ష్మిదేవి, ఏ ఐ వై ఎఫ్ జిల్లా కార్యదర్శి నాగరాముడు, ఏ ఐ ఎస్ ఫ్ జిల్లా నాయకులు ఎర్రిస్వామి, శశిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# నెరవేరిన గ్రామస్తుల కల..

**ఎంపీ మిథున్ రెడ్డి, కోరుముట్ల శ్రీనివాసులు చొరవతో నెరవేరిన గ్రామస్తుల కల..**

**30 లక్షల రూపాయల వ్యయంతో కల్వర్టు నిర్మాణం తో పాటు సీసీ రోడ్డు పనులు ప్రారంభం..**



**నేటి సాక్షి అన్నమయ్య జిల్లా, శర్మ, డిసెంబర్ 12 :** అన్నమయ్య జిల్లా :-: రైల్వే కోడూరు మండల కేంద్రమైన అనంతరాజుపేట - రామయ్య పాలెం గ్రామాలకు గాను 30 లక్షల రూపాయల వ్యయంతో కల్వర్టు నిర్మాణం తో పాటు సీసీ రోడ్డు కొరకు రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి, మాజీ నియోజకవర్గ శాసనసభ్యులు, రాష్ట్ర అధికార ప్రతినిధి కొరుముట్ల శ్రీనివాసులు సహకారం అందించారు. దీంతో గ్రామాలకు రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. రోడ్డు నిర్మాణం పనులను వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పంజం వేణుగోపాల్ రెడ్డి, జడ్పీటీసీ పాలెం కోట రత్నమ్మ శుక్రవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ ఎన్నో సంవత్సరాల కల నేటితో నెరవేరిందని రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి, నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కొరుముట్ల శ్రీనివాసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని వీళ్ళ సహకారంతోనే ఇరు గ్రామాలకు వెళ్లేందుకు కల్వర్టు మరియు సీసీ రోడ్డు సౌకర్యం సుగమమైందని గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సుబ్రహ్మణ్యం, ఎంపీటీసీలు పం దేటి జనార్ధన్ రాజు, బండారు మల్లికార్జున, మిట్టమీద పల్లె వార్డు మెంబర్ మాధవ, వైసీపీ శ్రేణులు, స్థానిక గ్రామ ప్రజలు పాల్గొన్నారు..

# యువత దూకుడుతో మారుతున్న ఎన్నికల గాలి







- విజయం దిశగా ఉంగరం గుర్తు
- యువత దూకుడుతో ఎలిగేటి శ్రీకాంత్ రెడ్డి కి విశేష ఆదరణ
- పేదల కోసం హామీల్లో స్పష్టత చూపుతున్న శ్రీకాంత్ రెడ్డి
- ప్రజల నమ్మకాన్ని గెలుచుకుంటున్న ఉంగరం గుర్తు -ఎలిగేటి శ్రీకాంత్ రెడ్డి

**నేటి సాక్షి ప్రతినిధి చేవెళ్ల న్యూస్ :** తంగడపల్లి – మడికట్టు గ్రామాల్లో ఎన్నికల సందడి ఉరకలేస్తోంది. ఈ సందడిలో ప్రజల దృష్టిని బలంగా ఆకర్షిస్తున్న పేరు ఒక్కటే ు ఉంగరం గుర్తుతో ముందుకు వచ్చిన సర్పంచ్ అభ్యర్థి ఎలిగేటి శ్రీకాంత్ రెడ్డి. ఇచ్చిన మాట తప్పకుండా, గ్రామ సమస్యల పట్ల నిజమైన పట్టుదల, అందరి మధ్యలో ఉండే సాదాసీదా స్వభావం ఆయనను ప్రజలకు మరింత దగ్గర చేసింది.ప్రచారంలో విశేషంగా కనిపిస్తున్న విషయ-ుమేమిటంటే యువత నుంచి వస్తున్న అత్యద్భుత మద్దతు. గ్రామం లో ఎక్కడ తిరిగిన%ౌ% ప్రతి వీధిలోనూ%ౌ% ప్రతి ఇంటి వద్ద యువతే ముందుంటోంది. “మన గ్రామం కోసం నిజంగా పని చేసే మన మనిషి శ్రీకాంత్ అన్నగారు కావాలి” అని వారు ఉత్సాహంగా చెబుతున్నారు. బైకులపై తిరిగి ప్రచారం చేయడం, రాత్రివేళల వరకూ సమావేశాలు నిర్వహించడం, ప్రతి ఓటు కోసం ప్రజలకు ఆయన గురించి చెప్పడం ు ఇలా యువతే ప్రచార బలం అయ్యింది. ఈ యువ శక్తి ప్రచారాన్ని గాలి కాదు దుమారంగా మారుస్తోంది.గ్రామాల్లో పేద, మధ్యతరగతి కుటుంబాలు ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న హౌస్ పన్ను సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతానని శ్రీకాంత్ రెడ్డి స్పష్టంగా ప్రకటించారు. ప్రతి ఇంటికి రాతపూర్వకంగా హౌస్ పన్ను మాఫీ పత్రం ఇస్తానని చెప్పడంతో గ్రామాల్లో చర్చ చెలరేగింది. “పేదలపై పన్నుల భారమేమీ ఉండకూడదు” అనే ఆయన మాట ప్రజల్లో విశ్వాసాన్ని పెంచింది.తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు ఉచిత నీటి శుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. పరిశుభ్రమైన తాగునీరు లేక ఇబ్బంది పడుతున్న ప్రజలకు ఇది పెద్ద ఆశ. గ్రామంలో ప్రతి కుటుంబానికి శుద్ధమైన నీరు ఉచితంగా అందుబాటులోకి రానుందన్న విషయం ప్రజల్లో ఆనందాన్ని కలిగిస్తోంది.గ్రామ పిల్లల చదువు కోసం కూడా ఆయన ప్రత్యేకంగా ఆలోచించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థికి ఉచిత పుస్తకాలు, చెప్పులు, చదువు సామగ్రి అందిస్తానని చెప్పారు. పాఠశాల పరిసరాల అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని చెప్పడంతో విద్యార్థుల తల్లిదండ్రుల్లో సంతోషం స్పష్టంగా కనిపిస్తోంది.పేద కుటుంబాల్లో పుట్టే ఆడశిశువులకు జననం వెంటనే పదకొండు వేలు అందిస్తానన్న హామీ మహిళల్లో విశేష ఆదరణ పొందుతోంది. ఆడపిల్ల పుట్టుకకు గౌరవం పెరిగేలా, కుటుంబానికి భరోసా కలిగేలా ఆయన తీసుకువస్తున్న ఈ నిర్ణయం గ్రామ మహిళల హృదయాలను గెలుచుకుంటోంది. ఆరోగ్య సేవల పరంగా గ్రామం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటోంది. అత్యవసర పరిస్థితుల్లో చికిత్స కోసం దూరం వెళ్లాల్సిన పరిస్థితిని మార్చేందుకు గ్రామంలోనే వెంటనే స్పందించే వైద్య సేవలు అందుబాటులోకి తెస్తానని చెప్పారు. తంగడపల్లిలో శాశ్వత ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కోసం అధికారులతో నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. “గ్రామ ప్రజల ఆరోగ్యం నాకు మొదటి ప్రాధాన్యత” అనే ఆయన మాట ప్రజల్లో నమ్మకాన్ని నింపింది.గ్రామాన్ని ఆధునీకత దిశగా తీసుకెళ్లేందుకు బ్యాంకు శాఖను గ్రామంలోనే ఏర్పాటు చేసేలా కృషి చేస్తానని చెప్పారు. ఉద్యోగులు, విద్యార్థులు సౌకర్యంగా ప్రయాణించేందుకు హైదరాబాద్- వికారాబాద్ మార్గంలో తంగడపల్లి మీదుగా బస్సు సేవలను ప్రారంభించే యత్నం చేస్తానని తెలిపారు. గ్రామ ప్రధాన ప్రాంతాల్లో ఉచిత వైఫై సదుపాయాన్ని అందుబాటులోకి తెస్తానన్న నిర్ణయం య-ువతలో ఆనందాన్ని కలిగిస్తోంది. ప్రతి రోజు ప్రజల్లోకి వెళ్లి వారి సమస్యలు వినడం, వెంటనే స్పందించడం, ఎవరికైనా అవసరం ఉన్నా పక్కనే నిలబడడం ు ఇవన్నీ ఆయనను ప్రజల హృదయాల్లో నాయకుడిగా కాకుండా కుటుంబ సభ్యుడిగా నిలబెట్టాయి. “మీ నమ్మకం మీ ఆశీర్వాదం, యువత విశ్వాసం, ఇవే నా బలం” అని ఆయన చెప్పిన మాటలు గ్రామ ప్రజల మనస్సుల్లో దృఢంగా నాటుకున్నాయి.

# బైకును ఢీకొన్న కారు -వ్యక్తికి గాయాలు

**పాములపాడు ఎర్రగూడూరు హైవే సమీపంలో బైకును ఢీకొన్న కారు -వ్యక్తికి గాయాలు**



**నేటి సాక్షి 12 పాములపాడు :** పాములపాడు :మండలంలోని ఎర్రగుడూరు గ్రామం సమీపంలో శుక్రవారం నేషనల్ హైవేపై కారు బైక్ ను ఢీకొన్న సంఘటనలో వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికుల విరాల మేరకు మండలంలోని భానుముక్కల గ్రామం ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు జనార్దన్ రెడ్డి, బలరాములు ఏపీ 39 కే హెచ్ 2480 కారులో కర్నూల్ వెళ్తుండగా ఎర్రగోడూరు గ్రామానికి చెందిన హరి అనే అనే వ్యక్తి ఏపీ 21 బి యు 8 7 2 6 నెంబర్ గల బైక్ యూ టర్న్ వద్ద క్రాస్ చేస్తుండగా కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో హరికి తీవ్ర గాయాలు కాగా కారు రోడ్డు ప్రక్క గొయ్యిలో పడింది. తీవ్రగాల గాయాలైన హరిని ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. విషయం తెలుసుకున్న హెడ్ కానిస్టేబుల్ రమణ సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు.

# స్వామిత్వ కార్యక్రమం పై సమీక్షా సమావేశం



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి డిసెంబర్ 12 :** పుంగనూరు నియోజకవర్గ చౌడేపల్లి మండలంలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం లోగల సమావేశ భవనంలో డిపిఓ అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఏపీ ప్రభుత్వం స్వామిత్వ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. స్వామిత్వ కార్యక్రమంలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు వారి ఆస్తులపై యాజమాన్య హక్కులు కల్పిస్తారు. ఈ కార్యక్రమం జరుగుతున్న తీరును ఏపీ డిపిఓ సుధాకర్ సమీక్షించారు. వచ్చే మార్చి నాటికి కోటి మందికి స్వామిత్వ పథకం కింద ప్రాపర్టీ కార్డులు అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.సర్వే వేగంగా పూర్తి చేసేందుకు గ్రామ సర్వేయర్ల సహకారాలు అందివ్వాలని అన్నారు.రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్లు, స్థలాలకు యాజమాన్య హక్కులు అందించేందుకు చేపట్టిన స్వామిత్వ కార్యక్రమాన్ని ఏపీ ప్రభుత్వం వేగవంతం చేసింది. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల ఆస్తులకు యాజమాన్య హక్కులు అందించే స్వామిత్వ పథకాన్ని వేగవంతం చేయాలని ఆయన అన్నారు. స్వామిత్వ పథకం ద్వారా 2026 మార్చి నాటికి పూర్తిచేయాలని,.పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలపై డివిజన్ పంచాయతీ అధికారి శుక్రవారం సమీక్షించారు.ఈ క్రమంలోనే స్వామిత్వ మొదటి విడత కార్యక్రమంలో భాగంగా ఇప్పటి వరకూ కొన్ని గ్రామాల్లో సర్వే పూర్తి చేసినట్లు అధికారులు.సర్వే పూర్తయిన గ్రామాల్లో యాజమాన్య పత్రాలు అందించనున్నట్లు తెలిపారు.స్వామిత్వ పథకం రెండో విడత కింద కొన్ని గ్రామాల్లో సర్వే ప్రక్రియ పూర్తి చేసి,నవంబర్ నెలాఖరుకి యాజమాన్య హక్కు పత్రాలు సిద్ధమయ్యాయని తెలియజేశారు.మరోవైపు డిసెంబర్ నుంచి మూడో విడత ప్రారంభించాలన్న డిపిఓ సుధాకర్ అన్నారు.మిగిలిన గ్రామాల్లో సర్వే పూర్తి చేసేలా ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఇందుకోసం గ్రామ సర్వేయర్ల సేవలను పంచాయతీరాజ్ శాఖకు కేటాయించే ఏర్పాటు చేయాలని సూచించారు.పంచాయతీరాజ్ శాఖ, సర్వే శాఖతో సమన్వయం చేసుకుంటూ స్వామిత్వ కార్యక్రమాన్ని వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.

# పాఠశాల, కళాశాలల వద్ద నిరంతరం డేగ కన్ను..



**ఎవరైనా కర్మ కాలి దొరికారంటే ఇక వారి పని ఖతం..**

**నేటి సాక్షి అన్నమయ్య జిల్లా, శర్మ, డిసెంబర్ 12 :** అన్నమయ్య జిల్లా :-: జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో అన్నమయ్య జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పాఠశాలలు, కళాశాలల వద్ద పటిష్ట నిఘా ఉండబోతోంది. ఇకపై నిరంతరం డ్రోన్ కెమెరాలతో పర్యవేక్షణ చేస్తుంటారు. ఎవరైనా కర్మ కాలి పోలీసులకు దొరికారంటే వాళ్ల పని ఖతం. అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలలు వదిలే సమయాల్లో విద్యార్థులు, విద్యార్థినులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావివ్వకుండా జిల్లా పోలీస్ యంత్రాంగం పటిష్టమైన నిఘాను ఏర్పాటు చేసింది. నిరంతరం డ్రోన్ కెమెరా. జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ ఆదేశాల మేరకు ప్రధానంగా విద్యా సంస్థల పరిసరాల్లో డ్రోన్ కెమెరాల ద్వారా ప్రత్యేక పర్యవేక్షణను చేపడతారు.

**డ్రోన్ నిఘా..**

విద్యార్థులు బయలుదేరే సమయాల్లో పాఠశాలలు, కళాశాలల గేట్లు మరియు సమీప ప్రాంతాల్లో అనుమానాస్పద వ్యక్తులు, పోకిరీల కదలికలను గుర్తించేందుకు డ్రోన్ కెమెరాలను వినియోగిస్తున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ "మాదకద్రవ్యాల విక్రయాలు, ఆకతాయిల వేధింపులు (ఈవ్ టీజింగ్), అమ్మాయిలతో గొడవలు వంటి ఘటనలు జరగకుండా విద్యార్థినీలకు సురక్షితమైన వాతావరణం కల్పించడం మా ప్రధాన లక్ష్యమని ఎస్పీ తెలిపారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**సాదా సీదా దుస్తుల్లో పోలీసులు..**

డ్రోన్ నిఘాతో పాటు, పలు చోట్ల సాధారణ దుస్తుల్లో పోలీసులు, ప్రత్యేక బృందాలు కూడా పర్యవేక్షిస్తుంటాయని ఎస్పీ తెలిపారు. జిల్లాలోని విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యా సంస్థల యాజమాన్యాలు ఈ పోలీసు చర్యలకు సహకరించాలని జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ కోరారు..

# నియోజకవర్గ అభివృద్ధికి ప్రణాళికలు-ఎమ్మెల్యే ఏలూరి

- ప్రతి సమస్యను పరిష్కరిస్తాం
- అభివృద్ధి సంక్షేమానికి ప్రాధాన్యం
- 24 గంటలు అందుబాటులో క్యాంపు కార్యాలయం
- అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే ఏలూరి



**నేటి సాక్షి,బాపట్ల జిల్లా (పర్చూరు) :** ప్రజల ప్రతి సమస్యను పరిష్కరించడమే తమ బాధ్యతని ప్రతి సమస్యను వేగంగా పురస్కరించేందుకు కృషి చేస్తున్నామని, 24 గంటలు తన కార్యాలయం అందుబాటులో ఉంటుందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను ఓపికగా సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తామని ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి ఇప్పటికే సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేసినట్లు ఎమ్మెల్యే ఏలూరి వెల్లడించారు. సంక్షేమ పథకాలు, మౌలిక వసతులు, రహదారులు, విద్యుత్, సాగునీరుప్రతి విభాగంలో స్పష్టమైన కార్యాచరణ తాయారు చేస్తున్నామన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యకు ప్రాధాన్యత ఇచ్చి పరిష్కారం చూపడం తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. తన కార్యాలయం లో ప్రజా సమస్యల పరిష్కారానికి 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను నేరుగా తెలుసుకొని చర్యలు తీసుకునే విధంగానే ప్రజా దర్బార్ కొనసాగుతుందని ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు. ప్రజలు ఎప్పుడైనా క్యాంపు కార్యాలయంలో అర్జీలు నేరుగా ఇవ్వవచ్చునని, వెంటనే సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నియోజకవర్గ సమగ్ర అభివృద్దే ధ్యేయంగా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించినట్లు పేర్కొన్నారు.

# స్నేహితుల సహకారంతో సేవా కార్యక్రమాలు



**నేటి సాక్షి,బాపట్ల ప్రతినిధి :** పేదవారికి సహాయం చేసేందుకు ఏర్పాటు చేసిన ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో అనేక మంది పేదలకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు బండ్రెడ్డి గోపి అన్నారు. బెస్తపాలెం కు చెందిన షేక్ మాసు అనారోగ్య కారణంతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో కుటుంబ పోషణ కోసం ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు బండ్రెడ్డి గోపి మాట్లాడుతూ పట్టణంలోని కూరగాయల మార్కెట్ లో షాపులో గుమస్తాగా పని చేసే షేక్ మాసు వెన్నుపూస ఇబ్బందితో ఆరోగ్యశ్రీ పథకంపై ఆపరేషన్ చేయించుకున్నారన్నారు. ఎటువంటి పని లేకపోవడంతో కుటుంబ పోషణకు ఆర్థిక భారం కావడంతో తమ సభ్యులు బాధితుడికి సహాయం చేయాలని కోరగా పూర్తిస్థాయిలో సమాచారం తెలుసుకొని షేక్ మాసు కు ఆర్థిక సహాయం చేశామన్నారు. ప్రత్యేకంగా తమ సభ్యుడు ఇనపగోళ్ళ రంగారావు మరో రెండు వేలు అదనంగా అందించారని, కార్యక్రమం కు సహకరించిన ప్రతి ఒక్క సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు, కార్యదర్శి బత్తుల సురేష్, కోశాధికారి సువర్ణ రాజు, మద్దిబోయిన గోపి, బికె రమేష్,బండి శ్రీనివాసరావు, యలవల శ్రీనివాసరావు, బండ్రెడ్డి అంకమ్మరావు, యర్రంశెట్టి పవన్, పెద్దమళ్ళు శ్రీకాంత్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిప్రమాదంలో వరి ధాన్యం దగ్ధం



**నేటి సాక్షి, నల్లబెల్లి ప్రతినిధి డిసెంబర్ 12:** నల్లబెల్లి మండలకేంద్రం గ్రామ శివారు వెంకటపాలెం చెరువు కింద వున్నా పొలంలో వరి కోతల అనంతరం గుర్తుతెలియని వ్యక్తులు పొలం గట్లకు నిప్పు పెట్టడంతో పక్కనే ఉన్న నల్లబెల్లి గ్రామానికి చెందిన మాటూరు హరీష్, చుట్టుపక్కల ఉన్న కొంతమంది రైతుల కళ్ళంలో ఎండబోసిన ధాన్యము, బస్తాలు అగ్నిప్రమాదానికి గురైంది. వెంటనే విషయం తెలుసుకున్న రైతులు మంటలు ఆర్పడానికి ఎంత ప్రయత్నించినా ప్రమాదంలో కొంతమేర ధాన్యం నష్టం జరిగింది. ఆరుగాలం శ్రమించి పండించిన పంట అంతా కాలిపోవడంతో బాధిత రైతులు కన్నీరు మున్నీరై విలపించారు.

# రిక్షా కార్మికులకు రగ్గులను పంపిణీ

**మాజీ సైనికుడు అబ్దుల్ రజాక్ జ్ఞాపకార్థం..**



**నేటి సాక్షి:** కర్లపాలెం యాక్షన్ టవర్స్ నిర్వాహకులు హైదరాబాద్ వలి తన తండ్రి మాజీ సైనికుడు అబ్దుల్ రజాక్ జ్ఞాపకార్థం కర్లపాలెంలోని రిక్షా కార్మికులకు చలికాలంను పురస్కరించుకుని రగ్గులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వలి మాట్లాడుతూ మానవ సేవయే దేవుడి సేవగా భావించి పేదలకు సేవ చేస్తున్నామన్నారు.కరోనా సమయంలో గిరిజనులకు అన్నదానం,అగ్నిప్రమాదంలో గృహాలు కాలిపోయిన వారికి నిత్యావసర సరుకులు, సామాగ్రి,దుప్పట్లు, పాఠశాలల విద్యార్థులకు నోటు పుస్తకాలు, పాఠశాలలకు కుర్చీలు,రేకలు, వేసవి కాలంలో మజ్జిగ, మంచినీటి చలివేంద్రం, పోలీసులకు హెల్మెట్ లు తదితర సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు వలి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష,బాజి తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవం గా భక్తి శ్రద్ధలతో ఓం శక్తి పూజా కార్యక్రమం



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి డిసెంబర్ 12 :** పుంగనూరు నియోజవర్గం చౌడేపల్లి పట్టణం లో గడ్డంవారిపల్లి రోడ్డు నందు నూతనంగా నిర్మించిన మేల్ మవత్తూరు ఓం శక్తి అమ్మవారి ఆలయంలో శుక్రవారం ఘనంగా పటం పూజ నిర్వహించడం జరిగింది ఓం శక్తి అమ్మవారి కి ప్రత్యేక పూజలు నిర్వహించి, పంచామృతాభిషేకం చేసి, వచ్చిన భక్తులకు ఉదయం ఏడు గంటల నుండి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు,గురుశక్తి పప్పు సావిత్రమ్మ మాట్లాడుతూ గత పద్దెనిమిది సంవత్సరాలనుండి ఓం శక్తి అమ్మవారి మాలధారణ చేసి, సరైన దేవస్తానంలేక చాలా ఇబ్బందులు పడ్డామని, ఈ ఏడు ఖచ్చితంగా అమ్మవారి ఆశిస్సులతో ఓం శక్తి ఆలయ నిర్మాణం చేపట్టడం జరిగిందని, దాతల సహాయ సహకారాలతో సుమారు ముప్పై లక్షలతో అమ్మవారి ఆలయ నిర్మాణం చేశామని,ఇంకనూ కొంత నిర్మాణము ఉందని, ఎవరైనా దాతలు ముందుకు వస్తే పూర్తిస్థాయిలో నిర్మాణం చెస్తామని ఆవిడ తెలిపారు. అంతే కాకుండా శుక్రవారం నుండి ఇక్కడ మాలధారణ కార్యక్రమం జరుగుతుందని ఆవిడ తెలియజేశారు.అలాగే జనవరి చివరిదాకా ఓం శక్తి ఆలయం నందు పూజాకార్యక్రమాలు జరుగుతాయని, చుట్టుప్రక్కల ప్రజలు, ఓం శక్తి అమ్మవారి భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గురుశక్తి సావిత్రమ్మ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శక్తులు రమాదేవి, రామలక్ష్మి, చిన్నక్క, ఉత్తరాది గీత, క్రిష్ణప్ప, హరిప్రసాద్, అమర, మల్లికార్జున, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శనివారం
13 డిసెంబర్ 2025


# కల్తీ మద్యం కుంభకోణం దేశంలోనే అతి పెద్దది

- చంద్రబాబుకు వ్యవస్థలపై నమ్మకముంటే మద్యం కుంభకోణంపై స్వతంత్ర ఆడిట్ వేయాలి..
- కూటమి నేతలకు ధైర్యముంటే కేసును ఎదుర్కొని నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవాలి..
- సూత్ర పాత్రధారుడైన దాసరపల్లి జయ చంద్రారెడ్డి పై కఠిన చర్యలు తీసుకోవాలి.. మనోహర్ రెడ్డి



**నేటి సాక్షి అన్నమయ్య జిల్లా, శర్మ, డిసెంబర్ 12:** అన్నమయ్య జిల్లా :-: ములకలు చెరువు, ఇబ్రహీంపట్నంలో బయటపడ్డ కల్తీ మద్యం కుంభకోణం ఈ దేశంలోనే పెద్దదని ఆంధ్ర రాష్ట్ర గౌరవాన్ని మంట కలిపిందని వైయస్ఆర్‌సీపీ లీగల్ సెల్ అధ్యక్షుడు మనోహర్‌రెడ్డి ధ్వజమెత్తారు. ములకలచెరువు ఎక్సైజ్ పోలీసు స్టేషన్ కు రెండు కిలోమీటర్ల దూరంలోనే కల్తీ మద్యం తయారీ చేశారని స్థానిక ప్రజలు కనిపెట్టి పోలీసులకు చెప్తే తప్ప పోలీసులు స్పందించలేదని మనోహర్‌రెడ్డి మండిపడ్డారు. "కూటమి అధికారంలోకి రాగానే ప్రైవేట్‌కు మద్యం దుకాణాలు కట్టబెట్టి ఇష్టానుసారంగా వ్యాపారాలు చేస్తున్నారని టీడీపీ అధినాయకత్వంతో మద్యం వ్యాపారులు, వాళ్లతో బెల్టు షాపుల యజమానులు ఇలా ఎవరికి వాళ్లు కుమ్మక్కై అక్రమ మద్యం కుటీరాలు ఏర్పాటు చేసుకొని మూడు పువ్వులు ఆరు కాయలా వృద్ధి చెందారు. అక్టోబర్ 3వ తేదీన కుంభకోణం బయటపడితే 10న అద్దేపల్లి జనార్ధన్‌ను అరెస్ట్ చేశారు. ఆ తరువాత కూటమి నేతలకు భయం పుట్టింది. అందుకే ఇష్యూని డైవర్ట్ చేయటానికి ప్రయత్నం చేశారు. అందులో భాగంగానే జోగి రమేష్‌ని అరెస్ట్ చేశారు. జయచంద్రారెడ్డికి తాము సన్నిహితులమని నేరస్తులు చెప్పారు. తంబళ్లపల్లిలో డంపును కూడా నిర్వహిస్తున్నామని చెప్పారు. జోగి రమేష్‌కు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా దుష్ప్రచారం చేశారని మనోహర్ రెడ్డి విమర్శించారు. ఐవీఆర్ఎస్ కాల్స్‌తో విష ప్రచారం చేశారు. జయచంద్రారెడ్డి చెప్పినట్లు అంతా చేశామని నిందితులే చెప్పారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధుంటే ఎక్కడెక్కడ కల్తీ మద్యం తయారు అయ్యిందో. ఎవరెవరు ఉన్నారో. ఎక్కడెక్కడ సరఫరా చేశారో. వీటిపై విచారణ చేపట్టాలి. కానీ అలాంటిది కేసు విచారణ ఎందుకలా జరగటం లేదు. జయచంద్రారెడ్డిని రాష్ట్రానికి రప్పించి కేసును పక్కన పెట్టాలని చూస్తున్నారు. తప్పుడు లెక్కలు చెప్తూ ప్రభుత్వం తప్పించుకోవాలని చూస్తోందని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ఎక్కడ చూసినా బెల్ట్ షాపులు విచ్చలవిడిగా దర్శనమిస్తున్నాయి. గుడులు, బడులు, ఆసుపత్రులు తేడా లేకుండా ఎక్కడంటే అక్కడ బెల్టు షాపులు వెలిశాయి. టీడీపీ వాళ్ళను ఎలా రక్షించుకోవాలనే మాత్రమే పని చూస్తున్నారు. వ్యవస్థలను దిగజార్చటంపై చంద్రబాబు సమాధానం చెప్పాలి. చంద్రబాబుకు వ్యవస్థలపై నమ్మకముంటే మద్యం కుంభకోణంపై స్వతంత్ర ఆడిట్ చేయించండి. ఏ బెల్ట్ షాప్‌కు ఏ స్పిరిట్ లిక్కర్ వెళ్లిందో నిగ్గు తేల్చాలి. చంద్రబాబుకు దమ్ముంటే కేసును ఎదుర్కొని నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవాలి. జయచంద్రారెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలి. దర్యాప్తును నిష్పక్షపాతంగా పూర్తి చేయాలని మనోహర్‌రెడ్డి డిమాండ్ చేశారు.

# విశాఖకు ఇన్ఫోసిస్ గత వైయస్ఆర్‌సీపీ హయాంలోనే

- సత్వకిచ్చిన భూమిలో రెసిడెన్షియల్ అపార్ట్మెంట్లు, ప్లాట్స్.. గుడివాడ అమర్ నాథ్



**నేటి సాక్షి అన్నమయ్య జిల్లా, శర్మ, డిసెంబర్ 12:** అన్నమయ్య జిల్లా :-: విశాఖ నగర పరిధిలో పెద్ద ఎత్తున భూ పందేరం నడుస్తుందని మాజీ మంత్రి, వైయస్ఆర్‌సీపీ నేత గుడివాడ అమర్ నాథ్ ధ్వజమెత్తారు. ఏపీలో రూపాయికి, అర్ధ రూపాయికి భూ కేటాయింపులు చేస్తున్నారని విమర్శించారు. పక్క రాష్ట్రాల్లో కూడా భూములు ఇలానే ఇస్తున్నారానని నిలదీశారు. కేవలం ఏపీలోనే రూపాయికి, అర్ధ రూపాయికి భూ కేటాయింపులు జరుగు తున్నాయన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం విశాఖపట్నంలోని వైసీపీ కార్యాలయం నుంచి గుడివాడ అమరనాథ్ మీడియాతో మాట్లాడుతూ ఏపీలో భూ పందేరంలో భాగంగానే ఈ తరహా కేటాయింపులు జరగుతున్నాయని విమర్శించారు. తమ హయాంలో ఏ కంపెనీకి రూపాయికి భూములు ఇవ్వలేదన్నారు. ఇన్ఫోసిస్ లాంటి పెద్ద పరిశ్రమ వైయస్ఆర్‌సీపీ హయాంలోనే వచ్చిందన్నారు.

## నాడు జగన్ ఏం చెప్పారో - చంద్రబాబు అదే..

విశాఖ గురించి నాడు తమ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏం చెప్పారో నేడు చంద్రబాబు కూడా అదే చెబుతున్నారన్నారు. విశాఖ అనేది మన రాష్ట్రానికి గ్రోత్ ఇంజిన్ అని జగన్ ఏనాడో చెప్పారు. ఇప్పుడు అదే మాట చంద్రబాబు కూడా చెప్తున్నారు. 2014లో విశాఖను చంద్రబాబు ఎందుకు గుర్తించలేకపోయారన్నారు. 'రాష్ట్రానికి పరిశ్రమల రావడమనేది ఒక కంటిన్యూ ప్రాసెస్. విశాఖకు ఇన్ఫోసిస్ లాంటి గొప్ప ఐటీ పరిశ్రమ తెచ్చిన ఘనత వైఎస్ జగన్‌ది. ఇన్ఫోసిస్ లాంటి సంస్థ విశాఖ వచ్చింది కాబట్టే మిగతా ఐటీ పరిశ్రమలు విశాఖ నగరానికి తరలివస్తున్నాయని గుడివాడ అమరనాథ్ అన్నారు. టీసీఎస్ విశాఖ రావడానికి జగన్ చేసిన శ్రమ ఎంతో ఉంది. పెద్ద కంపెనీలకు భూమి ఇవ్వడంలో తప్పులేదు. రియల్ ఎస్టేట్ సంస్థలకు కారుచౌకగా భూములు కట్ట బేడుతున్నారు. సత్వ, కపిల్ వంటి రియల్ ఎస్టేట్ సంస్థలకు వేల కోట్ల భూములను తక్కువ రేటుకు ఎందుకు ఇస్తున్నారని గుడివాడ ప్రశ్నించారు. మీకు నచ్చిన సంస్థలకు రూపాయి అర్ధ రూపాయికి ఇస్తామంటే ఎలాగని సత్వకు ఇచ్చిన భూమిలో రెసిడెన్షియల్ అపార్ట్మెంట్లు, ప్లాట్స్ కట్టుకోమని ఎలా అనుమతులు ఇస్తారని గుడివాడ అమర్ నాథ్ ప్రశ్నించారు. రియల్ ఎస్టేట్ సంస్థలకు భూమి తక్కువ రేటుకు ఇవ్వడమే కాకుండా ప్రభుత్వ రాయితీలు ఇస్తారా. లూలు సంస్థ గుజరాత్ రాష్ట్రంలో ఎకరా భూమి కోట్లాది రూపాయలకు కొంటారు. మన రాష్ట్రంలో నామ మాత్రపు ధరకు ఎలా కట్టబెడతారని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎంత మందికి ఉద్యోగాలు కల్పించారని లోకేష్‌ను ప్రమోట్ చేయడం కోసం ప్రభుత్వ ధనంతో ప్రచారం చేస్తున్నారని ప్రకటనల్లో కనీసం పరిశ్రమల శాఖ మంత్రి ఫోటో కూడా వేయడం లేదని గుడివాడ విమర్శించారు. వైఎస్ జగన్ విశాఖను పరిపాలన రాజధానిగా చేస్తానంటే మునిగిపోతుందని వార్తలు రాశారని గుడివాడ అమరనాథ్ దుయ్యబట్టారు. చంద్రబాబు విశాఖను అభివృద్ధి చేస్తానంటే ఆహా ఓహో అంటూ వార్తలు రాస్తున్నారు. ఎన్నికలకు ముందు చంద్రబాబు లోకేష్ తో పాటు భారత ప్రధాని మోదీ, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఫోటోలు వేసేవారు. నేడు ప్రకటనల్లో మోదీ, పవన్ ఫోటోలు చుక్కలా మారిపోయాయనని గుడివాడ అమర్ నాథ్ విమర్శించారు

# రెండో విడత ఎన్నికల నిర్వహణకు పటిష్ట పోలీస్ బందోబస్తు

## జిల్లా ఎస్పీ నితిక పంత్



**నేటి సాక్షి, కొమరం భీం ఆసిఫాబాద్ :** జిల్లాలో రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు 862 మంది పోలీస్ శాఖ, ఇతర శాఖల సమన్వయం తో పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు – జిల్లా ఎస్పీ నితిక పంత్ జిల్లాలో మొదటి విడత స్థానిక సంస్థల ఎన్నికలు శాంతియుతంగా మరియు నిష్పక్షపాతంగా నిర్వహించడంలో జిల్లా పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాత్ర కీలకమైందని జిల్లా ఎస్పీ నితిక పంత్ తెలిపారు. రెండో విడత ఎన్నికలలో భాగంగా ఈ నెల 14 న బెజ్జూర్, చింతలమానేపల్లి, దహేగాం, కౌటాల, పెంచికల్పేట్, సిర్పూర్ టి మండలాల పరిధిలో 113 సర్పంచ్ స్థానాలు, 992 వార్డు మెంబర్ స్థానాలకు నిర్వహించే ఎన్నికలకు పోలీస్ బందోబస్త్ సంసిద్ధమని జిల్లా ఎస్పీ నితికా పంత్, ఐపీఎస్ తెలిపారు. అభ్యర్థులు, రాజకీయ పార్టీలు, ప్రజలు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా పాటించాలని సూచించారు. సైలెంట్ పీరియడ్ అమలు పోలింగ్‌కు 48 గంటల ముందు నుండి, అనగా 12-12-2025 సాయంత్రం 5:00 గంటల నుంచి పోలింగ్ పూర్తయ్యే వరకు, సైలెంట్ పీరియడ్ అమల్లో ఉంటుందని ఎస్పీ తెలిపారు. ఈ సమయంలో ఎన్నికల సభలు, సమావేశాలు, ఇంటింటా ప్రచారం, లౌడ్‌స్పీకర్ వినియోగం, ర్యాలీలు, బైక్ ర్యాలీలు పూర్తిగా నిషేధం అని అన్నారు. ఎన్నికలు శాంతియుతంగా నిర్వహించేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక పహార, నిఘా బృందాలు, ఏరియా డామినేషన్ పార్టీలు, రూట్ మొబైల్, స్ట్రైకింగ్ ఫోర్స్ తో కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రెండో విడత ఎన్నికల కోసం 665 మంది పోలీసు అధికారులు, సిబ్బంది, 197 మంది ఇతర శాఖల సిబ్బంది( ఫారెస్ట్, సింగరేణి, ఎక్సైజ్, ట్రాన్స్ కో, ఎ.సి.బి శాఖలు ) మొత్తం 862 మందిని నియమించి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. ఈరోజు సాయంత్రం 5 గంటల నుండి ఎన్నికలు పూర్తయ్య వరకు జిల్లాలో 163 BNSS (144 సెక్షన్ ) అమల్లో ఉంటుందని, ఎన్నికల కేంద్రాల పరిసరాల్లో 100 మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా ఆ పైగా వ్యకులు గుంపులు గుమికూడరాదు. అభ్యర్థులు, పార్టీ కార్యకర్తలు అక్కడ సమూహాలుగా ఉండకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈరోజు సాయంత్రం 5 గంటల నుండి మద్యం దుకాణాలు మూసి ఉంచాలని అన్నారు. పోలింగ్‌కు 48 గంటల ముందు నుండి ఏ విధమైన ప్రచార కార్యక్రమాలు, ర్యాలీలు, సమావేశాలు నిర్వహించడం పూర్తిగా నిషేధం. ఎన్నికల ఫలితాలు అనంతరం ఎలాంటి విజయోత్సవ ర్యాలీలకు, బైక్ ర్యాలీలకు, అనుమతి లేదని, మూడో విడత ఎన్నికలు పూర్తయిన అనంతరం సంబంధిత అధికారులు నిర్దేశించిన తేదీలలో మాత్రమే విజయోత్సవ సంబరాలు నిర్వహించుకోవచ్చు అని తెలిపారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిష్పక్షపాతంగా జరిగేందుకు ప్రజలు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని, ఏవైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ నితికా పంత్ గారు కోరారు.

# ఎన్ఆర్ఐ కళాశాలల గుర్తింపును రద్దు చేయాలి

- ఐక్య విద్యార్థి సంఘం డిమాండ్
- ,(వైయస్సార్ ఎస్ యు, ఎన్ ఎస్ యు ఐ, ఏఐఎస్ఎఫ్,ఎస్ ఎఫ్ ఐ ఎన్ ఎల్ ఎస్ ఏ, ఎస్ఎఫ్ఐ, ఏపీ విహెచ్ఎస్, బీడీఎస్, ఎంఎస్ జె )

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** చదువుల ఒత్తిడి భరించలేకనే మొదటి సంవత్సరం చదువుతున్న కుప్పం ప్రాంతానికి చెందిన జశ్విన్ అనే విద్యార్థి ఆత్మహత్య యత్నంకు పాల్పడ్డాడు. పదో తారీఖున ఉదయం 8 గంటల ప్రాంతంలో తిరుపతి నగరం నడిబొడ్డున ఉన్నటువంటి ఎన్నారై కళాశాల యందు విద్యార్థి మొదటి సంవత్సరం బైపిసి చదువుతున్నాడు .ఈ విద్యార్థిపై అక్కడున్నటువంటి కళాశాల అధ్యాపక బృందంలో ఒక వ్యక్తి కులం పేరుతో దూషించడం నువ్వు చనిపోతే ఎవరికి నష్టం లేదనడం నువ్వు చనిపోతే ఒకరోజు కళాశాలకు సెలవు వస్తుందని చెప్పడం ఆ విధంగా మానసికంగా వేధించడం చదువుల ఒత్తిడి తీసుకొని రావడం ఈ ప్రయత్నంలో భాగంగా ఆ విద్యార్థి ఆత్మహత్య ప్రయత్నం చేయడం జరిగింది. కళాశాల యాజమాన్యం విద్యార్థి తల్లిదండ్రులకు తప్పుడు సమాచారం ఇచ్చి వారి నుంచి డబ్బులు పంపమని ఫోన్ ద్వారా చెప్పడం జరిగింది తల్లిదండ్రులు అక్కడి నుంచి వెంటనే తిరుపతికి చేరుకొని ఆసుపత్రికి వెళ్లడం జరిగింది అక్కడికి పోయేంతవరకు తల్లిదండ్రులకు తమ కుమారుడు ఆత్మహత్యాయత్నం చేశాడని విషయం కూడా తెలియదు .ఇప్పటికైనా కళాశాలలు విద్యార్థులపై ఒత్తిడి తీసుకొని రావడం తగ్గించాలని విద్యార్థి సంఘాలు కళాశాల ఎదుట ధర్నా నిర్వహించడం జరిగింది .విద్యార్థికి న్యాయం జరిగేంత వరకు పోరాటం కొనసాగిస్తామని ఇలాంటి సంఘటనలు మళ్ళీ జరగకూడదని విద్యార్థి సంఘ నేతలు కళాశాల ఎదుటనే బయటాయించడం జరిగింది. విద్యార్థి సంఘాలు కళాశాల ముందు రెండు గంటలు ధర్నా నిర్వహించిన కళాశాల యజమాన్యం నుంచి స్పందన కరువైంది ఆ తరువాత అకాడమిక్ సీఈవో అక్కడికి చేరుకొని విద్యార్థికి మెరుగైనటువంటి వైద్యం అందిస్తామని ఇలాంటివి మళ్లీ జరగకుండా జాగ్రత్త పడతామని విద్యార్థికి రెండు సంవత్సరాల ఫీజు కూడా భరిస్తామని తల్లిదండ్రులకు భరోసా ఇచ్చేంతవరకు అక్కడే విద్యార్థి సంఘం నేతలు అక్కడే ఉన్నారు .ఇప్పటికైనా కూటమి ప్రభుత్వ పెద్దలు కార్పొరేట్ కళాశాలలపై దృష్టి సాధించాలని ఇలాంటి సంఘటనకు సంబంధించినటువంటి కళాశాల యాజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని విద్యార్థి సంఘ నేతలు డిమాండ్ చేశారు .ఇప్పటికైనా తల్లిదండ్రులు తమ పిల్లలను చేర్చేటువంటి కళాశాలలు సందర్శించి అక్కడున్నటువంటి వసతులను పరిశీలించి తమ బిడ్డల భవిష్యత్తును కాపాడుకోవాలని విద్యార్థి సంఘం నేతలు తల్లిదండ్రులను కోరారు . ఈ కార్యక్రమంలో ఐక్య విద్యార్థి సంఘం నేతలు డాక్టర్ బి ఓబుల్ రెడ్డి, స్వరూప్ కుమార్ ,శివ బాలాజీ, ప్రవీణ్, చెంగల్ రెడ్డి,ప్రేమ్ కుమార్ ,సుందర రాజు ,తేజ ,యుగంధర్ ,సుధాకర్ ,యశ్వంత్ రెడ్డి ,గూడూరు రఫీ ,ప్రదీప్ ,పునీత్ ,వినోద్, నితిన్, నీరజ్ రెడ్డి ,వెంకట్ నాయక్ ,వరుణ్ ,కరుణాకర్ ,ముని ,తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 14న పోలింగ్ ముగింపు వరకు నిశ్శబ్ద కాలం అమలు

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి డిసెంబర్ 12:** 2వ విడత పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో 2వ విడత సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు ఈ 14వ తేదీన పోలింగ్ ప్రక్రియ ముగింపు సమయం మధ్యాహ్నం 1 గంటల వరకు నిశ్శబ్ద కాలం అమలులో ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో జరగనున్న 2వ విడత ఎన్నికల సందర్భంగా పోలింగ్ జరగనున్న ప్రాంతాలలో పోలింగ్ ముగింపు సమయానికి 44 గంటల ముందు నుండి నిశ్శబ్ద కాలం నిబంధన అమలులో ఉంటుందని, ఈ నెల 12వ తేదీ సాయంత్రం 5 గంటల నుండి 14వ తేదీ మధ్యాహ్నం 1 గంటల వరకు సంబంధిత పోలింగ్ ప్రాంతాలలో నిబంధనను ఖచ్చితంగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో బహిరంగ సమావేశాలు, సభలు, ఊరేగింపులు నిర్వహించకూడదని, సినిమా, టెలివిజన్ టెలివిజన్, సోషల్ మీడియా, ఇతర ప్రసార మాధ్యమాల ద్వారా ఎలాంటి సంగీత, నాటక, వినోద కార్యక్రమాల రూపంలో ఎన్నికల ప్రచారం చేయకూడదని తెలిపారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించినట్లయితే తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం 2018 సెక్షన్ 214 (2) ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన అధికారులు, సిబ్బందిని నియమించడంతో పాటు పోలింగ్ కేంద్రాలలో అవసరమైన సామాగ్రిని సమకూర్చి పారదర్శకమైన ఎన్నికల నిర్వహణ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు

# ఎన్నికల ముందు బెల్ట్ షాపులపై దాడులు చేసిన టాస్క్ ఫోర్స్



**నేటి సాక్షి,నల్లబెల్లి ,డిసెంబర్ 12 :** ఎన్నికల ముందు అక్రమ మద్యం విక్రయాలను అరికట్టేందుకు విస్తృత చర్యల్లో భాగంగా టాస్క్ ఫోర్స్ బృందం లెంకల్ పల్లి గ్రామంలో దాడులు నిర్వహించారు. విశ్వసనీయ సమాచారం మేరకు కిరాణా వ్యాపారి మమిడ్లపల్లి రాజు ఇంటిపై దాడి జరిపి రూ.10,670 విలువైన ఐఎంఎఫ్ఎల్ మద్యం సీసాలను స్వాధీనం చేసుకుంది. రాయల్ స్టాగ్, ఐబీ, ఆఫీసర్ ఛాయిస్, కింగ్‌ఫిషర్ లైట్ వంటి వివిధ బ్రాండ్ల సీసాలు పెద్ద ఎత్తున లభ్యమవడం అధికారులు ఎన్నికల సమయంలో అక్రమ చర్యలపై మరింత అప్రమత్తత అవసరాన్ని సూచించింది. దాడి అనంతరం నిందితుడిని స్వాధీనం చేసిన మద్యం సహా నల్లబెల్లి పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. ఎన్నికల సమయంలో ప్రజాస్వామ్య ప్రక్రియలో అక్రమాలకు చోటు లేకుండా చర్యలు తీసుకుంటామని ఏసీపీ మధుసూదన్, ఇన్స్పెక్టర్ శ్రీధర్, ఎస్ఐ వీరస్వామి,టాస్క్ ఫోర్స్ బృందం స్పష్టం చేసింది.ప్రజలు కూడా అక్రమాలకు దూరంగా ఉండి ఎన్నికలను ప్రశాంతంగా జరిగేలా సహకరించాలన్నది అధికారుల సందేశం.

# ప్రజాఫిర్యాదులను 15 న డివిజన్ ఆఫీస్ లో స్వీకరిస్తాం

## పోస్ట్ ఆఫీస్ మేజర్ సయ్యద్ తన్వీర్

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** తిరుపతి డివిజన్ పరిధిలోని తపాలా కార్యాలయాలు అందించే సేవలకు సంబంధించిన ఫిర్యాదులు అదేవిధంగా ఇతర ప్రజా ఫిర్యాదులను ఈనెల 15న డివిజన్ ఆఫీసు తిరుపతి 517501 లో స్వీకరించుటకు నిర్ణయించినట్లు సీనియర్ సూపర్ డెంటెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీస్ తిరుపతి మేజర్ సయ్యద్ తన్వీర్ తెలిపారు ఈసందర్భంగా ఆమె తెలుపుతూ ప్రజలు నుండి వచ్చే ఫిర్యాదులను తిరుపతి డివిజన్ 517501 కార్యాలయంలో 13 వ తేదీ లోపు లేదా అంతకంటే ముందుగా పోస్ట్ ద్వారా పంపించవలసిందిగా కోరారు పోస్ట్ కవర్ పై డాక్ అదాలత్ అని పెద్ద అక్షరాలతో వ్రాయాలని సూచించారు ఫిర్యాదుదారులు నేరుగా ఫిర్యాదు పరిష్కారం కోసం 15 తేదీ ఉదయం11 గంటలకు డాక్ అదాలత్ కు హాజరు కావచ్చు అని కోరారు అనంతరం ఫిర్యాదులను పరిశీలించిన తర్వాత ఫిర్యాదుదారునికి ఫిర్యాదు / అర్జీ పరిష్కారాన్నిలేఖ ద్వారా లేదా ఈమెయిల్ ద్వారా సమాచారం అందించడం జరుగుతుందని తెలిపారు